ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం




PCW
తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd

మార్చి 2026 నాటికి అభివృద్ధి పనులు పూర్తి




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 339 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- మంగళవారం 02 డిసెంబర్ 2025

# పాలమూరు బిడ్డగా ఈ గడ్డను అభివృద్ధి చేస్తా

## మక్తల్ సభలో సిఎం రేవంత్ రెడ్డి

బూర్గుల తరవాత నాకే అవకాశం ఇచ్చారు

దశాబ్దాల జిల్లా కరువును పారదోలుతా

గత పదేళ్ల బిఆర్ఎస్ కాలంలో తీవ్రనిర్లక్ష్యం

ఉమ్మడి ఎపిలోనూ..తెలంగాణలోనూ జిల్లా నిర్లక్ష్యం

కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేస్తా

సర్పంచ్‌లుగా మనవారినే గెలిపిస్తే మంచిది



**నారాయణపేట,డిసెంబరు 1(పిసిడబ్ల్యూ న్యూస్):** పాలమూరు జిల్లాలోని ప్రాజెక్టులను పదేళ్లపాటు గత బిఆర్ఎస్ పాలకులు తీవ్ర నిర్లక్ష్యం చేశారని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ఉమ్మడి రాష్ట్రంలోనూ, ప్రత్యేక తెలంగాణలోనూ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నిర్లక్ష్యానికి గురైందన్నారు. ఈ ప్రాంతానికి ఏదైనా చేయాలని గతంలో ఏ నేత కూడా అనుకోలేదని విమర్శించారు మిగతాది 2లో...



# విపక్షాల ఆందోళన.. వాయిదాల పర్వం

## మొదలైన తొలిరోజు పార్లమెంట్ సమావేశం

**న్యూఢిల్లీ,డిసెంబరు 1(పిసిడబ్ల్యూ న్యూస్):** లోక్‌సభ సమావేశాలు వాయిదాల పర్వంతో మొదలయ్యాయి. శీతాకాల సమావేశాల తొలిరోజే వాయిదా పడింది. సోమవారం ఉదయం 12.00 గంటలకు మళ్లీ ప్రారంభమైన సభలో విపక్ష సభ్యులు.. తమ పట్టు వీడలేదు. సర్, ఢిల్లీ బాంబు పేలుళ్లు, ఢిల్లీలో కాలుష్యం తదితర అంశాలపై చర్చ జరగాల్సిందేనంటూ వారంతా పట్టు పట్టారు. దీంతో మధ్యాహ్నం 2.00 గంటల వరకు సభను వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ ఓం బిర్లా ప్రకటించారు. ఉదయం 11.00 గంటలకు పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఉభయ సభలు ప్రారంభం కావడంతో.. రాజ్యసభలో ప్రధాని మోదీ ప్రసగించారు. మిగతాది 2లో...

# తిరుమల పరకామణి కేసు

## నేడు హైకోర్టుకు సిఐడి నివేదిక



**తిరుపతి,డిసెంబరు 1(పిసిడబ్ల్యూ న్యూస్):** టీటీడీ పరకామణి కేసు విచారణ సోమవారంతో పూర్తి అయినట్టు సమాచారం.. ఈకేసుకు సంబంధించి డిసెంబర్ 2న నివేదికను సమర్పించాల్సిందిగా హైకోర్టు గడువు విధించిన విషయం తెలిసిందే. దీంతో సీఐడీ అధికారులు మంగళవారం హైకోర్టుకు నివేదికను సమర్పించే అవకాశం ఉంది. హైకోర్టు ఆదేశాల మేరకు పరకామణి కేసును అక్టోబర్ 27న సీఐడీ మిగతా 2లో...

# 'సంచార్ సాథీ' యాప్

## కొత్త స్మార్ట్‌ఫోన్లలో తప్పనిసరి

ఈ యాప్‌ను వినియోగదారులు డిలీట్ చేయడం సాధ్యం కాదు

సైబర్ నేరాలు, ఫోన్ల దొంగతనాలను అరికట్టడమే లక్ష్యం

డిసెంబర్ 1 నుంచి ఈ కొత్త నిబంధన అమల్లోకి

యాపిల్ వంటి సంస్థల నుంచి వ్యతిరేకత వచ్చే అవకాశం

**న్యూఢిల్లీ,1(పిసిడబ్ల్యూ న్యూస్):** దేశంలో పెరుగుతున్న సైబర్ నేరాలు, మొబైల్ ఫోన్ల దొంగతనాలకు అడ్డుకట్ట వేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఒక కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై దేశంలో విక్రయించే అన్ని కొత్త స్మార్ట్‌ఫోన్‌లలో 'సంచార్ సాథీ' అనే ప్రభుత్వ సైబర్ సెక్యూరిటీ యాప్‌ను మిగతా 2లో...




# విశాఖలో గ్లాస్ బ్రిడ్జ్ ప్రారంభం

హాజరైన ఎంపీ భరత్, ఎమ్మెల్యే రామకృష్ణబాబు

రూ. 7 కోట్లతో గ్లాస్ బ్రిడ్జ్ నిర్మాణం


2లో.

# విద్యుత్‌లో రూ.50వేల కోట్ల స్కాంకు తెర

కొత్త డిస్కమ్..థర్మల్ ప్లాంట్‌ల నిర్మాణంలో కమిషన్లు

విద్యుత్ శాఖను ఎపి ప్రభుత్వం నడుపుతోందా?

ఎన్టీపిసి తక్కువ రేట్లకే విద్యుత్ ఇస్తామంటే తీసుకోరా

మీడియా సమావేశంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు


2లో.

# డిజిటల్ అరెస్ట్ స్కామ్‌లపై దర్యాప్తు చేయండి

సీబీఐకి సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ


2లో.

# ప్రధాని మోదీనే పెద్ద నాటకాలరాయుడు

: ఖర్గే, జైరాం రమేశ్ ఫైర్

శీతాకాల సమావేశాల తొలిరోజే విరుచుకుపడిన కాంగ్రెస్ అగ్రనేతలు

గత 11 ఏళ్లుగా పార్లమెంటరీ సంప్రదాయాలను ప్రభుత్వం కాలరాస్తోందని విమర్శ

బిల్లులను చర్చ లేకుండానే బుల్డోజ్ చేస్తున్నారని ఆరోపణ


2లో.

# హిల్ట్ పాలసీ పేరుతో వేలకోట్ల కుంభకోణం

9 వేల ఎకరాల్లో రియల్‌ఎస్టేట్ వ్యాపారం

గవర్నర్‌కు ఫిర్యాదు చేసిన బిజెపి -ప్రభుత్వ అక్రమాలకు నిరసనగా 7న ధర్నా



**హైదరాబాద్,డిసెంబరు 1(పిసిడబ్ల్యూ న్యూస్):** హిల్ట్ పాలసీ పేరుతో రూ.వేలకోట్ల కుంభకోణం జరుగుతోందని గవర్నర్‌కు బిజెపి ఫిర్యాదు చేసింది. తెలంగాణ భాజపా అధ్యక్షుడు రామచందర్‌రావు నేతృత్వంలో పార్టీ ప్రతినిధుల బృందం గవర్నర్‌ను కలిసింది. అక్రమాలు జరగకుండా చూడాలని వినతిపత్రం అందజేసింది. గవర్నర్‌ను కలిసిన వారిలో భాజపా శాసనసభాపక్షనేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీరేందర్ గౌడ్, ఎన్వీ సుభాష్ తదితరులు ఉన్నారు. హైదరాబాద్ పారిశ్రామిక ప్రాంతాల్లోని భూములను బహుళ వినియోగ జోన్లుగా మార్చేందుకు ప్రభుత్వం 'హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్స్ ట్రాన్స్‌ఫర్మేషన్' (హిల్ట్) పాలసీని అమల్లోకి తెచ్చిన విషయం తెలిసిందే. 'హిల్ట్ పాలసీ ద్వారా అక్రమాలు చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. 9 వేల ఎకరాలను రియల్‌ఎస్టేట్ వ్యాపారం చేసేందుకు మిగతాది 2లో...

# తక్కువ వడ్డీతో రుణాలు మంజూరు చేయండి...

హడ్కో ఛైర్మన్‌తో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి

ప్రతిష్టాత్మక ప్రాజెక్టులపై చర్చ



**హైదరాబాద్,డిసెంబరు 1(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి ప్రాజెక్టులకు తక్కువ వడ్డీ రేటుతో రుణాలు ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హడ్కో ఛైర్మన్ సంజయ్ కులశ్రేష్ఠను కోరారు. హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కులశ్రేష్ఠ సోమవారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న భారత్ ఫ్యూచర్ సిటీ, హైదరాబాద్ మెట్రో విస్తరణ, ఆర్ఆర్ఆర్, రేడియల్ రోడ్ల మిగతాది 2లో...

# ఏపీ సినిమాటోగ్రఫీలో నూతన శకం ప్రారంభం



ముంబైలో జరిగిన సీఐఐ సమ్మిట్‌లో పాల్గొన్న మంత్రి కందుల దుర్గేశ్

ఏపీని దేశంలోనే ఉత్తమ సినిమా షూటింగ్ ప్రదేశంగా తీర్చిదిద్దుతామని వెల్లడి

ప్రపంచస్థాయిలో తెలుగు సినిమా ఒక గ్లోబల్ బ్రాండ్‌గా నిలుస్తోందని వ్యాఖ్య

రాష్ట్ర సినిమాటోగ్రఫీలో ఒక నూతన శకం ప్రారంభమైందని స్పష్టం

**అమరావతి,డిసెంబరు 1(పిసిడబ్ల్యూ న్యూస్):** ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే సినిమా షూటింగ్‌లకు అత్యంత అనుకూలమైన రాష్ట్రంగా తీర్చిదిద్దు తామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, మంత్రి కందుల దుర్గేశ్ స్పష్టం చేశా రు. ప్రపంచ వ్యాప్తంగా తెలుగు సినిమా ఒక గ్లోబల్ బ్రాండ్‌గా గుర్తింపు పొందుతున్న రాష్ట్ర సినిమాటోగ్రఫీ రంగంలో ఒక నూతన శకం ప్రారంభమైందని ఆయన అన్నారు. మిగతా 2లో...

### కాకతీయ ప్రభుత్వ కళాశాల అటానమస్ హనుమకొండ నందు

# ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం







**హనుమకొండ,డిసెంబరు 1(పిసిడబ్ల్యూ న్యూస్):** కాకతీయ ప్రభుత్వ కళాశాల అటానమస్ హనుమకొండ నందు ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం పురస్కరించుకొని NSS ఆధ్వర్యంలో ర్యాలీ కార్యక్రమం నిర్వహించబడినది. ఈ కార్యక్రమానికి కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ శ్రీమతి రజనీలత అధ్యక్షత వహించింది. ఈ సందర్భంగా శ్రీమతి రజనీలత మాట్లాడుతూ కళాశాల జాతీయ సేవా పథకం ద్వారా ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం చేయడం అభినందనీయం అని, ఎయిడ్స్ అనేది సాధారణంగా ఎయిడ్స్ వ్యాధి సోకిన వారి వంట పాత్రలను వినియోగించడం ద్వారా గాని , ఎయిడ్స్ వ్యాధి సోకిన స్త్రీ పురుషుల కరచాలనం ద్వారా కూడా ఎయిడ్స్ వ్యాధి వ్యాపించదని తెలియజేసినారు .ఎయిడ్స్ వ్యాధి సోకిన వ్యక్తికి వినియోగించిన సిరంజిని వినియోగించడం ద్వారా, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులతో సెక్స్ సంబంధం వల్ల , ఇతరులకు ఎయిడ్స్ వ్యాపిస్తుందని తెలియజేసినారు. కార్యక్రమం అనంతరం ప్రిన్సిపల్ ఛాంబర్ నుండి అశోక టాకీస్ జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించబడినది. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ రాజశేఖర్ ,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ గంగిశెట్టి శ్రీనివాస్, డాక్టర్ సీతారాములు ,డాక్టర్ సంధ్యారాణి, డాక్టర్ గన్ సింగ్ ,డాక్టర్ శ్రీనాథ్, డాక్టర్ శివ నాగ శ్రీను, రవి కుమార్ , డాక్టర్ పల్లవి, డాక్టర్ సమత డాక్టర్ కిషోర్ కుమార్, డాక్టర్ మహేందర్, డాక్టర్ వాసం శ్రీనివాస్, డాక్టర్ జె చిన్న, డాక్టర్ కోమల, డాక్టర్ ప్రసూన ,శ్రీనివాస్ డాక్టర్ బి శ్రీనివాస్ ,డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ జీకే కుమార్ , డాక్టర్ ఉమాదేవి, డాక్టర్ రామ్ రెడ్డి,డాక్టర్ బి రమేష్, కళాశాలలోని వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపక బృందం, నాన్ టీచింగ్ స్టాఫ్ ,విద్యార్థిని విద్యార్థులు పాల్గొని ఎయిడ్స్ రహిత సమాజంకై యువత చైతన్యవంతంగా ఉండాలని ప్లే కార్డు ల ద్వారా ర్యాలీలో నినదించారు.

# ఇదేనా ప్రజా పాలన?

- సామాన్యులకు న్యాయం జరిగినప్పుడే సరైన ప్రజాపాలన
- బీ.జే.పి నాయకులు వీరస్వామి



**పరకాల,డిసెంబరు 1(పిసిడబ్ల్యూ న్యూస్):** సామాన్యులకు న్యాయం జరిగినప్పుడే సరైన ప్రజా పాలన జరిగినట్టని పలు అభిప్రాయాలు వెల్లుడవుతున్నాయి. న్యాయం ఒకవైపు ఉండి పాలకులు మరోవైపుకు నిలబడుతున్నారని దీంతో సామాన్యులకు అన్యాయం జరుగుతుందని ఇది సరైన ప్రజా పాలన కాదని ఒక సామాన్యుడిగా తన అభిప్రాయం వ్యక్తం చేస్తున్నానని బీ జే పి నాయకులు, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు కూనూరు వీరస్వామి తన అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రజలచే ఎన్నుకోబడిన పాలకులు పార్టీ కార్యకర్తల కోసమే పని చేస్తున్నట్టుగా వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు. బాధ్యతగా పని చేస్తున్న అధికారులకు అధికార పార్టీ నేతల ఒత్తిడికి గురవుతున్నారని దీని వలన సామాన్యులకు న్యాయం జరగడం లేదని ఆరోపించారు.పరకాల నియోజక వర్గం పరకాల మండలంలోని కొందరి అధికార పార్టీ నేతలపై తన ఈ ఆరోపణ అంటూ తన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇలాంటి వ్యతిరేక అభిప్రాయం ప్రజల్లో ఉందని స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ నేతలకు ఖచ్చితంగా ఎదురుదెబ్బ తగులుతుందని అయన పేర్కొన్నారు.

# మార్చి 2026 నాటికి అభివృద్ధి పనులు పూర్తి

**రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రి**

**తుమ్మల నాగేశ్వరరావు**

**ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలి**

**ఖమ్మం నగరంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులపై మీడియా సమావేశం నిర్వహించిన మంత్రి తుమ్మల**



**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 1 (పీసీడబ్ల్యూ న్యూస్) :** మార్చి 2026 నాటికి ఖమ్మం నగరంలో చేపట్టిన అభివృద్ధి పనులు పూర్తి చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేశామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు.మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు సోమవారం ఖమ్మం మున్సిపల్ కార్పోరేషన్ కార్యాలయంలో ఖమ్మం నగరంలో చేపట్టిన పలు అభివృద్ధి పనుల పురోగతిపై మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ... గత ఏడాది మున్నేరు వరదల వల్ల వేలాది ప్రజలు ఇబ్బంది పడ్డారని, ప్రతి సంవత్సరం వరదల కారణంగా ఖమ్మం నగరంలో 10 డివిజన్ల ప్రజలు నిరాశ్రయులు అవుతున్నారని, దీనికి శాశ్వత పరిష్కారంగా ప్రభుత్వం మున్నేరు నదికి ఇరువైపులా రిటైనింగ్ వాల్ నిర్మిస్తున్నామని తెలిపారు. రిటైనింగ్ వాల్ నిర్మాణానికి అడ్డంకిగా మారిన భూసేకరణ సమస్య, భూ ఆక్రమణల తొలగింపు ప్రక్రియ వేగవంతం చేసి, నిర్మాణ పనులు వేగవంతం చేస్తూ నిర్దిష్ట గడువు మార్చి 2026 లోగా పనులు పూర్తి చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేశామని అన్నారు. ఎస్టీపి నిర్మాణం, కేబుల్ బ్రిడ్జ్ దగ్గర రోడ్డు వెడల్పు పనులు, రిటైనింగ్ వాల్ నిర్మాణానికి సంబంధించిన భూసేకరణ యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని, 10 రోజులలో భూములు సంబంధిత ఏజెన్సీలకు అప్పగించాలని రెవెన్యూ అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. రాష్ట్రంలో 3 కేబుల్ బ్రిడ్జిలు ఉన్నాయని, హైదరాబాద్ లోని దుర్గం చెరువు, కరీంనగర్ లోని మానేరు నదిపై కేబుల్ బ్రిడ్జి లను తన హయాం లోనే మంజూరు చేశానని, నేడు ఖమ్మంలో మున్నేరు నదిపై కేబుల్ బ్రిడ్జి నిర్మాణం జరుగుతుందని, మిగిలిన రెండు బ్రిడ్జిల కంటే మున్నేరు కేబుల్ బ్రిడ్జి పెద్దదని అన్నారు. కేబుల్ బ్రిడ్జి వద్ద పర్యాటకంగా కూడా అభివృద్ధి జరిగేలా టూరిజం ప్యాకేజీ ప్రతిపాదనలు సమర్పించాలని అధికారులను ఆదేశించామని మంత్రి తెలిపారు. ప్రపంచంలోనే బెస్ట్ గా ఉండే విధంగా కేబుల్ బ్రిడ్జి వద్ద లైటింగ్ ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. బాలపేట, బల్లేపల్లి, ఖానాపురం చెరువుల నుంచి వర్షాకాలం వరద నీరు అధికంగా వస్తుందని, దీని నియంత్రణకు 200 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను చేపట్టామని అన్నారు. 10 రోజులలో ఎస్టిపి నిర్మాణ పాయింట్ ఖరారు చేసి పనులు ప్రారంభిస్తామని అన్నారు. మార్చి 2026 నాటికి పనులు పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ఖమ్మం నగరం మణిహారంగా ఉండేలా కేబుల్ బ్రిడ్జి నిర్మాణం జరుగుతుందని అన్నారు. డిసెంబర్ 2న కొత్తగూడెం జిల్లాలో జరగనున్న సీఎం టూర్ విజయవంతం చేసేందుకు ఏర్పాట్లు చేశామని అన్నారు. దేశానికే తలమానికంగా ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ఉంటుందని, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అధికంగా ఖనిజాలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో విశ్వవిద్యాలయం లేదని, ఎర్త్ సైన్స్ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని పంపిన ప్రతిపాదన ఆమోదించిన సీఎం కు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. ఎర్త్ సైన్స్ విశ్వ విద్యాలయానికి మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ పేరు పెట్టడం జరిగిందని, దీనినీ సీఎం ప్రారంభోత్సవం చేయడం జరుగుతుందని అన్నారు. ఈ మీడియా సమావేశంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య,మీడియా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంటుసమావేశాలలో బీసీ బిల్లులు ఆమోదించాలి ఇండియా కూటమి సభ్యులు కేంద్రంపై ఒత్తిడి తేవాలి

- బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్రాములు



**ములుగు జిల్లా,డిసెంబరు 1(పిసిడబ్ల్యూ న్యూస్):** సోమవారం నుండి ప్రారంభమైన పార్లమెంటు శీతా కాల సమావేశాలలో బిజెపి ప్రభుత్వం బీసీల బిల్లులు ప్రవేశపెట్టి ఆమోదించాలని అందుకు కాంగ్రెస్ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఇండియా కూటమి సభ్యులు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి పోరాడి సాధించాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు డిమాండ్ చేశారు 19వ తేదీ వరకు కొనసాగే సమావేశాలలో కొత్తగా 14బిల్లులను ప్రవేశపెడతామని కేంద్రం ప్రకటించిందని కానీ అందులో బీసీల రిజర్వేషన్లకు సంబంధించిన బిల్లులు లేకపోవడం అత్యంత దుర్మార్గ మన్నారు తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఆమోదించి పంపిన బీసీలకు విద్యా ఉద్యోగ రంగాల్లో మరియు స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్ల బిల్లులను పార్లమెంట్లో పెట్టి ఆమోదించే విధంగా కాంగ్రెస్ ఇండియా కూటమి ఎంపీలు పోరాడాలని లేనిచో బీసీల విశ్వాసాన్ని కోల్పోతారని హెచ్చరించారు దేశవ్యాప్తంగా జరుగుతున్న బీసీల ఉద్యమాలను దృష్టిలో పెట్టుకొని చట్టసభలలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించే బిల్లును ఈ సమావేశాల్లోనే ఎన్డీఏ ప్రభుత్వం ప్రవేశపెట్టి ఆమోదించాలన్నారు లేనిచో బీసీల పోరాటాలు ఉధృతమైతే అందుకు కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు బీసీ రిజర్వేషన్లతో పాటు మహిళా రిజర్వేషన్లలో బీసీ కోటా బిసి మంత్రిత్వ శాఖ ఏర్పాటు జనాభాలో సభానికి పైగా ఉన్న బీసీల సంక్షేమానికి అభివృద్ధికి పెద్ద మొత్తంలో నిధులు కేటాయించాలని తదితర డిమాండ్స్ సాధన కు అంతిమంగా రాజ్యాధికారం కోసం బీసీలుసమైక్యపోరాటాలకు సమయత్తం కావాలని వెంకట్రాములు పిలుపునిచ్చారు

# ఏసిబి అధికారి ముసుగులో వసూళ్ళకు పాల్పడుతున్న ముఠాలోని ఐదుగురి సభ్యుల అరెస్టు






**హన్మకొండ, డిసెంబర్ 1 (పీసీడబ్ల్యూ న్యూస్) :** సిబి డీఎస్పీ అధికారి ముసుగులో ప్రభుత్వ అధికారులను బెదిరిస్తూ బలవంతపు వసూళ్ళకు పాల్పడుతున్న ఘరానా నిందితుడి తో పాటు అతనికి సహకరించిన మరో నలుగురిని వరంగల్ పోలీస్ కమిషనరేట్ టాస్క్ ఫోర్స్, మిల్స్ కాలనీ పోలీసులు సంయుక్తంగా కలిసి అరెస్టు చేయగా, మరో ముగ్గురు నిందితులు పరారీలో వున్నారు. ఈ ముఠా సభ్యుల నుండి పోలీసులు ఐదు సెల్ఫోన్ లను స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో ప్రధాన నిందితుడు రాచంపల్లి శ్రీనివాస్ అలియాస్ మంగళ శ్రీను అలియాస్ వాసు, వయస్సు 45 సం.లు, వేలమద్ది గ్రామం, నల్లమాడ మండలం, సత్యసాయి పుట్టపర్తి జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, 2. నవీన్ జె ఆర్, హారోహళ్లీ తాలుకా, రాంనగర్ జిల్లా, కర్ణాటక రాష్ట్రం, 3. మంగళ రవీందర్, యశ్వంతపూర్, బెంగుళూర్, కర్ణాటక, 4. మురళి, బెంగుళూరు, కర్ణాటక రాష్ట్రం, 5. ఎన్. ప్రసన్న, బెంగుళూరు, కర్ణాటక రాష్ట్రానికి చెందిన వారిగా గుర్తించగా, ప్రస్తుతం సూర్యప్రకాశ్, తాటిమర్రి వేణు, కొత్తకోట రమణ పరారీలో వున్నారు.ఈ అరెస్టుకు సంబందించి న వివరాలను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ వెల్లడిస్తూ పోలీసులు అరెస్టు చేసిన ప్రధాన నిందితుడు రాచంపల్లి శ్రీనివాస్, ప్రభుత్వ శాఖలలో ఉన్నత పదవు ల్లో పనిచేస్తున్న ప్రభుత్వ అధికారులతో పాటు పదవీ విరమణ కి దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులను లక్ష్యంగా చేసుకోని వారికి ఏసిబి డి. ఎస్పీనంటూ ఫోన్ చేసి "మీ మీద అవినీతి ఆరోపణలు వచ్చాయి, కేసు నమోదు చేయడం జరిగింది. ఈ కేసు నుండి బయట పడాలంటే డబ్బులు ఇవాల్సి వుంటుంది" అని బెదింపులకు పాల్పడి సులభంగా డబ్బు సంపాదించాలకున్నాడు. ఇందులో భాగంగా నిందితుడు వరంగల్ జిల్లా రోడ్డు రవాణా శాఖలో మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న తుమ్మల జైపాల్ రెడ్డికి ఫోన్ చేసి ఎసిబి డీ. ఎస్పీ నంటూ బెదిరించి సుమారు 9 లక్షల 96 వేల రూపాయలను వివిధ మార్గాల్లో దోచేయడంతో బాధితుడు ఇచ్చిన ఫిర్యాదుతో మిల్స్ కాలనీ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. పోలీసుల కు అందుబాటులో వున్న టెక్నాలజీని వినియోగించు కోని ప్రధాన నిందితుడు రాచంపల్లి శ్రీనివాస్ ను మరియు అతనికి సహకరించిన మరో నలుగురు నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకోని విచారణ చేపట్టారు. ప్రధాన నిందితుడు శ్రీనివాసును పోలీసులు విచారించగా, సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశ్యంతో 2002 సంవత్సరంలో మొదట ద్విచక్ర వాహనం చోరీతో దొంగతనాలకు శ్రీకారం చుట్టాడు. జైలులో నిందితుడు తన వ్యవహర శైలిని మార్చుకోకుండ జైలు నుండి విడుదలైన అనంతరం కర్ణాటక రాష్ట్రంలోని బెంగుళూరు మరియు రాయలసీమ ప్రాంతాల్లో 41కి పైగా చైన్ స్నాచింగ్ లకు పాల్పడటం తో పోలీసులు మరోమారు నిందితుడి అరెస్టు చేసి జైలుకు తరలించారు .నిందితుడు జైలు నుండి విడుదలైన అనంతరం మళ్ళీ సులభంగా డబ్బును సంపాదించాలనే లక్ష్యంగా నకిలీ ఎసిబి డీ.ఎస్పీగా అవతారం ఎత్తి ప్రభుత్వ ఉద్యోగులను ఫోన్ ద్వారా బెదిరింపులకు పాల్పడుతూ ఇప్పటివరకు ఇతనిపై మొత్తం 19 కేసులు నమోదు అయి సుమారు రూ 50 లక్షలు పైగా దోపిడీకి పాల్పడగా , ఇందులో తెలంగాణ రాష్ట్రంలో 09 నేరాలు, ఆంధ్ర రాష్ట్రంలో 10 నేరాలకు పాల్పడ్డాడు. ఇందులో 8 కేసుల్లో అరెస్ట్ కాగా, మిగిలిన 11 కేసుల్లో వరంగల్ కమిషనరేట్ పరిధిలో మిల్స్ కాలనీతో పాటు 2021 సంవత్సరం లో స్టేషన్ ఘన్పూర్ అలాగే కరీంనగర్, హైదరాబాద్, రాచకొండ, రామగుండం, వికారాబాద్, జగిత్యాల, వనపర్తి లతో పాటు ఆంధ్రలోని కర్నూల్ జిల్లాలో జరిగిన 02 నేరాలలో అరెస్ట్ కాకుండా తప్పించుకు తిరుగుతున్నాడు. బెదిరింపులకు పాల్పడుతూ దోచేసిన డబ్బును నిందితుడు ప్రస్తుతం పోలీసులు అరెస్టు చేసి విచారణలో వున్న మిగితా నిందితులతో పాటు, ప్రస్తుతం పరారీలో వున్న నిందితులతో కలసి ఆన్లైన్ బెట్టింగ్ మరియు గోవాలో కాసినో లలో జూదం ఆడటంతో పాటు గోవా, బెంగుళూరు ప్రాంతాల్లో వ్యభిచార గృహాల్లో ఖర్చు చేసేవాడని పోలీసుల విచారణలో నిందితుడు అంగీకరించాడు.ఘరానా మోసగాడిని పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన సెంట్రల్ జోన్ డిసిపి డి.కవితని, వరంగల్ ఎసిపి ఎన్. శుబం ప్రకాష్ ఐపిఎస్, టాస్కోర్స్ ఎసిపి ఏ. మధుసూదన్ మరియు టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్లు ఎల్. పవన్ కుమార్, కె. శ్రీధర్, ఎల్. మంగిలాల్, మిల్స్ కాలనీ ఇన్స్పెక్టర్ బి. రమేష్ మరియు ఎస్.ఐ లు ఎస్. మహేష్, ఎం. సురేష్ లను మరియు టాస్క్ ఫోర్స్, మిల్స్ కాలనీ పి.ఎస్. సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందించి రివార్డులను అందజేసారు.

# కాంగ్రెస్ మమ్మద్ గౌస్‌పల్లి సర్పంచ్ అభ్యర్థిగా గోల్కొండ శైలజ నామినేషన్





**మల్లంపల్లి డిసెంబర్ 1 (పిసిడబ్ల్యూ న్యూస్):** రెండో విడత సర్పంచ్ ఎన్నికలలో భాగంగా మమ్మద్ గౌస్ పల్లి గ్రామానికి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా సోమవారం గోల్కొండ శైలజ సురేష్ నామినేషన్ దాఖలు చేశారు. మమ్మద్ గౌస్ పల్లి గ్రామం నుండి నామినేషన్ వేసేందుకు పార్టీ శ్రేణులతో భారీ ర్యాలీగా మల్లంపల్లి కి చేరుకొని నామినేషన్ పత్రాలు సమర్పించారు. గతంలో మమ్మద్ గౌస్ పల్లి గ్రామానికి సర్పంచ్ గా పనిచేసిన అనుభవంతో పాటు ప్రజల మద్దతు, గతంలో తమ గ్రామంలో నిర్వహించిన అభివృద్ధి కార్యక్రమాలు, గ్రామంలో సమస్యల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉన్న నాయకురాలిగా తననీ సర్పంచ్ గా గ్రామ ప్రజలు మరల ఎన్నుకుంటారనే నమ్మకంతో తాను ఇంకోసారి విజయం సాధిస్తానని నమ్మకంతో శైలజ సర్పంచి అభ్యర్థి బరిలో నిలుచున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు తోడు మంత్రి సీతక్క ఆశీస్సులతో సర్పంచ్ గా విజయం సాధిస్తానని శైలజ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మేకల ప్రశాంత్, సీనియర్ నాయకులు కిషన్ గ్రామ అధ్యక్షులు ఉప్పు మొగిలి, గ్రామ కమిటీ సభ్యులు కుమారస్వామి, రాజ్ కుమార్, రాజేందర్, బాలకృష్ణ, రాజు, గ్రామస్తులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పల్లెపోరులో దూసుకుపోతున్న తెలుగుదేశం

**- తెలుగుదేశం లీగల్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లెంపాటి అప్పారావు**



**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 1 (పీసీడబ్ల్యూ న్యూస్) :** పల్లెపోరులో తెలుగుదేశం దూసుకుపోతున్నదని తెలుగుదేశం లీగల్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లెంపాటి అప్పారావు అన్నారు. తెలంగాణలో జరుగుతున్న స్థానిక గ్రామపంచాయతీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ దూసుకుపోనున్నదని తెలుగుదేశం లీగల్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లెంపాటి అప్పారావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మరలా ఎన్టీఆర్ కలలు కన్న రామరాజ్యం రావాలంటే, చంద్రబాబు సారధ్యంలోని తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని అన్నారు. పల్లె సీమలు ప్రశాంతంగా ఉండాలంటే తెలుగుదేశం పార్టీ భావజాలం మాత్రమే సరిపోతుందని, తెలివిగల తెలంగాణ ప్రజలు తీర్పునివ్వపోతున్నారు. ఒక్క తెలుగుదేశం పాలనలో మాత్రమే అన్ని గ్రామాలలో అంగన్వాడీ కేంద్రాలు ఏర్పాటు, ప్రాథమిక విద్యాలయాలు, చెక్ డ్యాముల నిర్మాణం, అంతర్గత లింక్ రోడ్ల నిర్మాణం, వీధుల్లో డ్రైనేజ్ నిర్మాణాలు, మంచి నీటి నిర్మాణ పథకాలు ఎన్నింటినో నాడు ఏర్పాటుచేయడం జరిగింది. వీటన్నింటినీ తలచుకుని మరలా ఎన్టీఆర్ కలలు కన్న రామరాజ్యం రావాలంటే, చంద్రబాబు సారధ్యంలోని తెలుగుదేశం పార్టీ మాత్రమే చేయగలదని, యావత్తు తెలంగాణ సమాజం.తీర్పునివ్వబోతుందని మల్లెంపాటి అప్పారావు పేర్కొన్నారు.

## మల్లంపల్లి నామినేషన్ కేంద్రం వద్ద స్వల్ప ఉద్రిక్తత





**మల్లంపల్లి డిసెంబర్ 1 (పిసిడబ్ల్యూ న్యూస్):** మండలంలోని మల్లంపల్లి నామినేషన్ కేంద్రం వద్ద గురువారం స్వల్ప ఉద్రిక్తత నెలకొంది. మహ్మద్ గౌస్ పల్లి గ్రామ పంచాయతీకి చెందిన సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థులు నామినేషన్ పత్రాలు పొందేందుకు కేంద్రానికి చేరుకోగా, అక్కడ విధుల్లో ఉన్న పోలీసులు వారిని అడ్డుకున్నారు.తాము ఎన్నికల్లో పోటీ చేసేందుకు నామినేషన్ పత్రాలు తీసుకోవడానికి వచ్చామని చెబుతున్నా, పోలీసులు అనుమతించకపోవడంతో ఇరువర్గాల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. అభ్యర్థులను నామినేషన్ కార్యాలయంలోకి అనుమతించిన తర్వాత పరిస్థితి సాధారణ స్థితికి చేరింది. ఈ ఘటనపై స్థానిక ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేశారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన అడిషనల్ కలెక్టర్





**చిట్యాల, డిసెంబర్ 1 (పిసిడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు సెంటర్ ను జిల్లా అడిషనల్ కలెక్టర్ అశోక్ కుమార్ సందర్శించడం జరిగింది, అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు ధాన్యాన్ని ఆరబోసుకోవడానికి బాయిలర్ ను ఉపయోగించుకోవాలని తేమశాతం 17 లోపు ఉండేటట్లు రైతులు చూసుకోవాలని అన్నారు, రైతుల తమ ధాన్యాన్ని దళారులకు అమ్మవద్దని గిట్టుబాటు ధర వస్తున్న దాన్యం కొనుగోలు సెంటర్ నే రైతులు తమ ధాన్యాన్ని అమ్ముకోవాలని అన్నారు, మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి మార్కెటింగ్ అధికారులు, తాహసిల్దార్ ఇమామ్ బాబా. పాల్గొన్నారు

## అంబేద్కర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలి



**చిట్యాల డిసెంబర్ 1(పీసీడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు జన్నే యుగేందర్ అధ్యక్షతన సంఘ సభ్యుల సమావేశం జరిగింది. ఈ సమావేశాని రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్య విచ్చేసి మాట్లాడుతూ అంబేద్కర్ గారి వర్ధంతి కార్యక్రమము గురించి చర్చించడం జరిగింది. అట్టడుగు వర్గాల అభ్యున్నతికై కృషి చేసిన భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 69వ వర్ధంతి వేడుకలను రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలనీ, అన్నారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం మండల ప్రచార కార్యదర్శి కట్కూరి రాజు మండల నాయకులు గురుకుంట్ల కిరణ్. శ్రీలపాక ప్రణీత్. గడ్డం సదానందం. కట్కూరి రాజేందర్. తదితరులు పాల్గొన్నారు

# తిమ్మాపూర్ మార్పు కోసం బిజెపికి అవకాశం ఇవ్వండి...

- తిమ్మాపూర్ బిజెపి గ్రామ సర్పంచ్ అభ్యర్థి తక్కిటి దేవేందర్ రెడ్డిని గెలిపించండి...
- కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామాల అభివృద్ధి...
- తిమ్మాపూర్ గ్రామంలో బిజెపిలోకి పలువురి చేరికలు.
- జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి వ్యాఖ్యలు...







**తిమ్మాపూర్,డిసెంబర్01(పీసీడబ్ల్యూ న్యూస్):** తిమ్మాపూర్ గ్రామ అభివృద్ధి కోసం బిజెపికి అవకాశం ఇవ్వాలని, పార్టీ అభ్యర్థిగా సర్పంచ్ బరిలో నిలిచిన తక్కిటి దేవేందర్ రెడ్డిని గ్రామ ప్రజలంతా ఆశీర్వదించి గెలిపించాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి కోరారు. సోమవారం రోజున తిమ్మాపూర్ లో వివిధ పార్టీల కు చెందిన నాయకులు, కార్యకర్తలు పార్టీలో జాయిన్ అయ్యారు. ఈ చేరికల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గంగాడి కృష్ణారెడ్డి పార్టీలో చేరిన వారందరికీ కాషాయ కండువా కప్పి శుభాకాంక్షలు తెలియజేసి మాట్లాడారు. మండల కేంద్రంగా, ఉన్న తిమ్మాపూర్ ఏలాంటి అభివృద్ధికి నోచుకోకపోవడం దారుణమన్నారు. గతంలో ఈ ప్రాంతం నుండి గెలుపొందిన కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకులు తమ స్వప్రయోజనాల కోసం పని చేసుకున్నారే తప్ప, తిమ్మాపూర్ గ్రామ అభివృద్ధి కోసం కృషి చేసిన దాఖలాలు ఏమీ లేవన్నారు. మండల కేంద్రంగా, గ్రామపంచాయతీగా ఉన్న తిమ్మాపూర్ అభివృద్ధి బిజెపితోనే సాధ్యమవుతుందన్నారు. నేడు గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు కేంద్ర ప్రభుత్వ నిధులతోనే జరుగుతున్నాయని తెలిపారు. తిమ్మాపూర్ దశ దిశ మార్పు బిజెపితోనే సాధ్యమని, అందుకే జరగబోయే సర్పంచ్ ఎన్నికల్లో బిజెపి తరపున బరిలో నిలిచిన తక్కిటి దేవేందర్ రెడ్డిని గ్రామ ప్రజలు బలపరిచి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర ,బిజెపి నాయకులు మాజీ ఎంపిటిసి ఎడ్ల జోగిరెడ్డి, డిష్ రవి , రాజేందర్ రెడ్డి, రామ్ రెడ్డి లతోపాటు పార్టీలోకి నూతనంగా చేరిన తక్కిటి మధుసూదన్ రెడ్డి, నారాయణరెడ్డి, రాజశేఖర్ రెడ్డి, మనోహర్ రెడ్డి , క్రాంతి కుమార్ రెడ్డి, అనిల్ కుమార్ రెడ్డి , మదన మహేష్ చంద్ర , కొండ నాగరాజు, కసాడి కుమార్ ,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## దుబాయ్‌లో బిజెపి రాష్ట్ర కోశాధికారి దేవకికి ఘనస్వాగతం

- దేవకి వాసుదేవరావును ఘనంగా సన్మానించిన ఎన్ఆర్ఐ తెలుగు వారు








**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 1 (పీసీడబ్ల్యూ న్యూస్) :** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవరావు దుబాయ్ పర్యటనలో భాగంగా మొదటిసారిగా యూఏఈ కి వచ్చిన సందర్భంగా, దుబాయ్‌లోని తెలుగు ఎన్ఆర్ఐ వారు ఆదివారం ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో వాసుదేవరావును ఘనంగా సన్మానించి ఎన్ఆర్ఐ తెలుగువారి అభిమానాన్ని, గౌరవాన్ని చాటుకున్నారు. దేశభక్తి, దైవభక్తితో కూడిన ప్రజాసేవకుడిగా, స్వచ్ఛంద సేవా సంస్థల ద్వారా సామాజికసేవలో విశేషమైన పాత్ర పోషిస్తున్న భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవరావుకి ఈ సత్కారం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా వాసుదేవరావు మాట్లాడుతూ... "నన్ను ఇంతటి ఘనతతో సన్మానించిన ప్రతి తెలుగువారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. ఈ అపూర్వ స్వాగతం నా జీవితాంతం గుర్తుండిపోతుందన్నారు. ప్రజాసేవ కోసం, భారతమాత సేవకోసం నేను మరింత శక్తి, నిబద్ధతతో పనిచేయడానికి మీ అందరి ఆశీస్సులు నాకు మహోన్నతమైన ప్రేరణ అని అన్నారు. ఎన్ఆర్ఐ వారిలో కనిపించిన ఆత్మీయత, దేశభక్తి, ఐక్యత ప్రతి తెలుగువారికి గర్వకారణమని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. తెలుగు ప్రాంత అభివృద్ధికి ఎన్ఆర్ఐ ల సేవలు చాలా అవసరం. మీరు సాధ్యమైనంతవరకు సేవలందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగు ఎన్ఆర్ఐ లు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కౌటిల్య స్కూల్‌లో గీతా జయంతి ఉత్సవాలు



**హన్మకొండ,డిసెంబర్ 1 (పీసీడబ్ల్యూ న్యూస్) :** భగవద్గీత పారాయణం చేయడం వల్ల సకల శుభాలు జరుగుతాయని వరంగల్ ఆక్స్ఫర్డ్ స్కూల్ కరస్పాండెంట్ రామ్మూర్తి అన్నారు. హన్మకొండ పట్టణంలోని 58వ డివిజన్ లో గల కౌటిల్య పాఠశాలలో ఉపాధ్యాయురాలు తేజస్విని ఆధ్వర్యంలో సోమవారం గీతా జయంతి ఉత్సవాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి వరంగల్ లోని ఆక్స్ఫర్డ్ స్కూల్ కరస్పాండెంట్ రామ్మూర్తి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రామ్మూర్తి మాట్లాడుతూ భగవద్గీత చదవడం వల్ల జ్ఞానం, ఓర్పు, నేర్పుతో పాటు అనేక సమస్యలకు పరిష్కారం లభిస్తాయని నమ్మకం కలుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా పిల్లలు భగవద్గీత శ్లోకాలు పారాయణం చేశారు. టీచర్లందరూ కలిసి విద్యార్థులందరికీ భవద్గీత పుస్తకాలు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో స్కూల్ కరస్పాండెంట్ అశోక్ రెడ్డి, డైరెక్టర్ వర్మ, ప్రిన్సిపల్ అంజని, అనిత, తేజస్విని, శ్రీదేవి, విద్యార్థులు పాల్గొన్నారు.

## తొర్రూర్ నుండి పాలకుర్తికి ప్రత్యేక బస్సులు ఏర్పాటు




**తొర్రూరు ప్రతినిధి, డిసెంబరు 1(పిసిడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు టీ జి ఎస్ ఆర్టీసీ బస్టాండ్ నుండి పాలకుర్తి దేవాలయం సోమేశ్వరాల యానికి వెళ్లాలనుకున్న ప్రయాణికులు అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చేది. ఆ రహదారిలో ఆటో మాత్రమే ఎక్కువగా నడుస్తూ తోరూర్ బస్టాండ్ నుండి జగద్గిరిగుట్ట కు వెళ్లే బస్సులు ఒకటి రెండు మాత్రమే పాలకుర్తి ద్వారా వెళ్లేవి. ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని తొర్రూర్ డిపో మేనేజర్ పద్మావతి డిసెంబర్ 1 వ తేదీ నుండి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశారు. ప్రయాణికులు ఈ బస్సులలో ప్రయాణం చేసి పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విన్ రెడ్డిని కలిసేందుకు అలాగే దేవాలయాన్ని సందర్శించేందుకు వీలు కలుగుతుందని అన్నారు. ప్రైవేటు వాహనాలు ప్రమాదం కనుక ఆర్టీసీ బస్సులో ప్రయాణించండి మీ అమూల్య సమయాన్ని ఆదా చేసుకోండి. తొర్రూరు బస్టాండ్ నుండి పాలకుర్తి కి బయలుదేరే బస్సు వేళలు ఉదయం 6:30 తోరూరు, పాలకుర్తి, జగద్గిరిగుట్ట వరకు వెళ్తుంది. ఉదయం 7:15 కు తొర్రూర్ లో బయలుదేరి పాలకుర్తి వరకు వెళ్లి తిరిగి ప్రయాణం వస్తుంది. 9:40కి పాలకుర్తి వరకు వెళ్లి తిరిగి తొర్రూరు చేరుకుంటుంది. పగలు 12 :15 బయలుదేరి పాలకుర్తి నుండి జనగాం చేరుకుంటుంది. మరో బస్సు 2 గంటలకు బయలుదేరి తొర్రూరు పాలకుర్తి జనగాం చేరుకుంటుంది. తొర్రూర్ నుండి చివరి బస్సు 5:15 కు బయలుదేరి పాలకుర్తి వరకు వెళ్లి వస్తుంది. ఇవి ఆధార్ కార్డు బస్సులు ప్రైవేట్ వాహనాల్లో ప్రయాణించకుండా ఆర్టీసీ బస్సులను ఉపయోగించుకోండి.

## చల్వాయి గ్రామ పంచాయతీ హస్తం కైవసం చల్వాయి గ్రామ సర్పంచ్‌గా మేకల రాధ సుదర్శన్

- ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోక్ కుమార్ చొరవతో ఏకగ్రీవంగా ఎన్నిక



**ములుగు జిల్లా,డిసెంబరు 1(పిసిడబ్ల్యూ న్యూస్):** గోవిందరావుపేట మండలం లోని మేజర్ గ్రామ పంచాయతీ కాంగ్రెస్ పార్టీ వశమైంది చల్వాయి గ్రామ పంచాయతీ ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోక్ స్వగ్రామం ఇక్కడ రిజర్వేషన్ ఎస్టీ మహిళా కు కేటాయించడం తో అయినప్పటికీ పలువురు నామినేషన్లు వేయగా పైడకుల అశోక్ ప్రత్యేక చొరవ తీసుకోవడంతో గ్రామ ప్రజలందరి సమ్మతితో గ్రామ అభివృద్ధి కోసం నామినేషన్ వేసిన అభ్యర్థులు అందరు ఉపసంహరించుకొగా సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన మేకల రాధని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా నూతన సర్పంచ్ మేకల రాధ సుదర్శన్ దంపతులు పైడాకుల అశోక్ ని శాలువా తో సన్మానించారు ఈ కార్యక్రమంలో గ్రామ మండల జిల్లా నాయకులు కార్యకర్తలు గ్రామ పెద్దలు ప్రజలందరూ పాల్గొనడం జరిగింది

# స్వేచ్ఛ, సమానత్వం, సమసమాజం కోసమే ఎన్నికలు

- పోలిశెట్టిగూడెం సర్పంచ్ అభ్యర్థి బచ్చలకూరి బాలరాజు
- పోలిశెట్టిగూడెం గ్రామపంచాయతీలో తొలి నామినేషన్ దాఖలు






**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 1 (పీసీడబ్ల్యూ న్యూస్) :** స్వేచ్ఛ, సమానత్వం, సమసమాజ నిర్మాణంకోసమే ఎన్నికలు జరిగే విధంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నాయకత్వంలో 75 సంవత్సరాల క్రితమే ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా, భారత రాజ్యాంగం రాయబడి కుల, మత, భాష, ప్రాంత భేదాలు లేకుండా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించబడిందని, ఖమ్మం రూరల్ మండలం, పోలిశెట్టిగూడెం గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ గా పోటీచేస్తున్న బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) అభ్యర్థి బచ్చలకూరి బాలరాజు అన్నారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న 2025 గ్రామపంచాయతీ ఎన్నికల్లో బహుజన్ సమాజ్ పార్టీ అభ్యర్థిగా బచ్చలకూరి బాలరాజు తొలి నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా బాలరాజు మీడియాతో మాట్లాడుతూ... ఎంతో ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న స్థానిక గ్రామపంచాయతీ ఎన్నికల్లో బహుజన్ సమాజ్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా బచ్చలకూరి బాలరాజు ఆదివారం నామినేషన్ వేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. పోలిశెట్టిగూడెం గ్రామపంచాయతీ ఎన్నికల్లో అధిక డబ్బులు పెట్టినవాడు అధిక లాభాల కోసమే పనిచేస్తాడని గత అనేక ఎన్నికల్లో రుజువైందని, ఓటు వేసిన వారికి గౌరవం ఇవ్వరని చరిత్ర చెబుతుందన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల వారిని ఓట్ల సమయంలో అనేక ప్రలోభాలకు గురిచేసి అధికారంలోకి రావడం, ఆ తరువాత అధికారాన్ని అడ్డం పెట్టుకొని అనిచివేత, అవినీతి, అక్రమాలతో సామాన్య ప్రజలను విసిగించడం చూసి సహించలేక డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ యొక్క త్యాగాలను, ఓటు యొక్క గొప్పతనాన్ని, భారత రాజ్యాంగంలోని స్వేచ్ఛ, సమానత్వం, సామాన్య ప్రజలందరికీ తెలియజేసి అభివృద్ధి ఏంటో పేద ప్రజలకు తెలియజేయాలనే దృఢ సంకల్పంతో, యువతలో చైతన్యం కల్పించాలనే దృఢ నిశ్చయంతో గ్రామంలో మార్పు తేవాలనే పటిష్టమైన ఆలోచనతో గ్రామపంచాయతీ సర్పంచ్ గా నామినేషన్ వేయడం జరిగిందన్నారు. బడుగు బలహీన వర్గాల అభివృద్దే ధ్యేయంగా ఏర్పడిన బహుజన్ సమాజ్ పార్టీ వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా ఎన్నికల్లో నిలబడుతున్నానని, పోలిశెట్టిగూడెం గ్రామ ప్రజలు కచ్చితంగా నన్ను ఆదరిస్తారని, వారిపై పూర్తినమ్మకం ఉందని, అనేక సంవత్సరాలుగా పోలిశెట్టిగూడెం అభివృద్ధిలో వెనకబడి ఉందని, అభివృద్ధి బీఎస్పీ ద్వారానే సాధ్యమని, నిరూపించి చూపిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ జోనల్ ఇంచార్జి కర్రి కృష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యులు మిరియాల నాగరాజు, పాలేరు ఇంచార్జి బుర్ర ఉపేందర్, అసెంబ్లీ అధ్యక్షుడు ఎన్నబోయిన రమేష్ యాదవ్, సీనియర్ జర్నలిస్ట్ బచ్చలకూరి వెంకటేష్, శశి కుమార్, పుట్టపర్తి అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలి

**- రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**- అభివృద్ధి పనుల భూ సేకరణ అత్యంత ప్రాధాన్యతగా పరిగణించాలి**

**- మార్చి 2026 నాటికి రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు పూర్తి**

**- మున్నేరు నదిపై రిటైనింగ్ వాల్, కేబుల్ బ్రిడ్జి నిర్మాణం, ఖమ్మం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులపై సమీక్షించిన మంత్రి తుమ్మల**





**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 1 (పీసీడబ్ల్యూ న్యూస్) :** అభివృద్ధి పనులు నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు సోమవారం ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ సమావేశ మందిరంలో మున్నేరునదిపై రిటైనింగ్ వాల్, కేబుల్ బ్రిడ్జి నిర్మాణం, ఖమ్మం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులపై నగర మేయర్ పునుకొల్లు నీరజ, మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. మున్నేరు నదికి ఇరువైపులా నిర్మిస్తున్న రిటైనింగ్ వాల్ నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని, ప్రస్తుతం వర్కింగ్ సీజన్ నడుస్తుందని, పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. మున్నేరు నదిపై రిటైనింగ్ వాల్ నిర్మాణానికి బైపాస్ రోడ్డు నుంచి కేబుల్ బ్రిడ్జి వరకు మొదటి ప్రాధాన్యతగా, కేబుల్ బ్రిడ్జి నుంచి ప్రకాష్ నగర్ బ్రిడ్జి వరకు రెండవ ప్రాధాన్యతగా పెండింగ్ భూ సేకరణ త్వరగా క్లియర్ చేయాలని మంత్రి తెలిపారు. మున్నేరు నదికి ఇరు వైపులా రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు సమాంతరంగా జరగాలని అన్నారు. మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ నిమిత్తం భూముల బదలాయింపు కోసం అడ్వాన్స్ పోజిషన్ వెంటనే అందించాలని సంబంధిత రాష్ట్ర స్థాయి అధికారులను మంత్రి చరవాణిలో ఆదేశించారు. మార్చి 2026 నాటికి మున్నేరు నది రీటైనింగ్ వాల్ నిర్మాణ పనులు పూర్తి చేయాలని, ప్రతి నెల ఎంత మేరకు పనులు పూర్తవుతాయో నిర్దిష్ట ప్రణాళిక తయారు చేసి సమర్పించాలని మంత్రి సంబంధిత కాంట్రాక్ట్ ఏజెన్సీలకు, అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. నూతన టెక్నాలజీతో కేబుల్ బ్రిడ్జి నిర్మాణ పనులు జరగాలని, హైదరాబాద్ దుర్గంచెరువు, కరీంనగర్ మానేరు నదిపై గతంలో కేబుల్ బ్రిడ్జిలు ఉన్నాయని, రాష్ట్రంలో 3వ కేబుల్ బ్రిడ్జి ఖమ్మం నగరంలో నిర్మాణం అవుతుందని, కేబుల్ బ్రిడ్జి నిర్మాణానికి అనుగుణంగా అవసరమైన పవర్ లైన్స్, విద్యుత్ స్తంభాల తరలింపు పనులు 15 రోజులలో పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. త్రాగునీటి పైప్ లైన్, పవర్ లైన్ తరలింపు పనులు సమాంతరంగా జరగాలని అన్నారు. కేబుల్ బ్రిడ్జిపై లైటింగ్ అద్భుతంగా ఉండేలా చూడాలని, రాష్ట్రంలో 3 కేబుల్ బ్రిడ్జిలలో మన కేబుల్ బ్రిడ్జి ఆకర్షణీయంగా ఉండేలా చూడాలని, దీనికి సంబంధించి అవసరమైన అదనపు నిధుల ప్రతిపాదనలు ఉంటే సమర్పించాలని మంత్రి తెలిపారు. ఖమ్మం నగరం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఎస్.టి.పి. నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ పనులు వెంటనే పూర్తి చేయాలని, క్షేత్ర స్థాయిలో ప్రజలను ఒప్పించి భూ సేకరణ పూర్తి చేసి సంబంధిత ఏజెన్సీలకు త్వరగా భూమి అప్పగించాలని అన్నారు. ఈ సమావేశంలో పబ్లిక్ హెల్త్ ఎస్ఇ రంజిత్, ఇరిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబు, విద్యుత్ ఎస్ఇ, తహసీల్దార్ లు రాంప్రసాద్, సైదులు, ఏజెన్సీ ప్రతినిధులు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# కొడుకు పేరుతో సహాయం చేయడం సంతృప్తినిస్తుంది

**● నూకారపు కోటేశ్వరరావు, వాణి దంపతులు**

**● సాయితేజ్ జ్ఞాపకార్థం ఎస్సీ హాస్టల్ బాలికలందరికీ దుప్పట్ల పంపిణీ**





**ఖమ్మం ప్రతినిధి డిసెంబర్ 1 (పీసీడబ్ల్యూ న్యూస్) :** కొడుకు సాయితేజ్ చౌదరి పేరుతో సహాయం చేయడం సంతృప్తినిస్తుందని నూకారపు కోటేశ్వరరావు, వాణి దంపతులు పేర్కొన్నారు. ఖమ్మం ఆనంద నిలయంలో నూకారపు సాయితేజ్ చౌదరి ప్రథమ వర్ధంతి సందర్భంగా హాస్టల్ విద్యార్థినులకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఆదివారం ఖమ్మంలోని సాంఘిక సంక్షేమశాఖ బాలికల వసతి గృహం ఆనంద నిలయంలో కుమారుడు సాయితేజ్ జ్ఞాపకార్థం తల్లి తండ్రులు నూకారపు కోటేశ్వరరావు, వాణి ల చేతులమీదుగా విద్యార్థినులందరికీ దుప్పట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో బండి మనోజ్ కుమార్, కోపూరి నాగమణి, సాహితీ, హెచ్.డబ్ల్యు.ఓ జి. వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మల్లంపల్లి మండలం శ్రీనగర్ గ్రామము నుండి బీజేపీ సర్పంచ్ అభ్యర్థిగా బైకాని మహేందర్.....



**మల్లంపల్లి మండల ప్రతినిధి డిసెంబరు 01(పిసిడబ్ల్యూ న్యూస్):** శ్రీనగర్ గ్రామ సర్పంచ్ పదవికి భారతీయ జనతా పార్టీ తరఫున బలపరిచిన అభ్యర్థిగా శ్రీ బైకానీ మహేందర్ నీ పార్టీ అధికారికంగా ఎంపిక చేసింది. గ్రామ అభివృద్ధి, పారదర్శక పాలన, ప్రజల సంక్షేమం వంటి అంశాలను ప్రధాన లక్ష్యాలుగా పెట్టుకుని ఆయనను ముందుకు నడిపించడానికి బీజేపీ నాయకత్వం నిర్ణయించింది.శ్రీ బైకన్ మహేందర్ గ్రామంలో సుదీర్ఘకాలంగా ప్రజలకు సేవ చేస్తూ, యువత, రైతులు, మహిళల సంక్షేమానికి ప్రత్యేకంగా పనిచేశారు. గ్రామ ప్రజల మద్దతుతో సర్పంచ్ పదవిని సాధించి శ్రీనగర్‌ను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దే సంకల్పంతో పోటీకి దిగుతున్నారు.

# ఆరోగ్యమే మహాబలం

**ఈత మిత్రుల అసోసియేషన్ బాధ్యులు కోదాటి గిరి**

**మున్నేరు ఈత మిత్రుల గెట్ టూ గెథర్**











**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 1 (పీసీడబ్ల్యూ న్యూస్) :** ఆరోగ్యమే మహాబలం అని ఈత మిత్రుల అసోసియేషన్ బాధ్యులు కోదాటి గిరి అన్నారు. బృందావనం గార్డెన్స్ ఫంక్షన్ హాల్ మున్నేరు ఈత మిత్రుల గెట్ టూ గెథర్ కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మున్నేరు ఈత మిత్రుల అసోసియేషన్ బాధ్యులు కోదాటి గిరి మాట్లాడుతూ... ఆరోగ్యమే మహబలం అని అందరూ ఈత కోట్టాలని కోరారు. మున్నేరులో రెగ్యులర్ గా ఈతకొట్టే మిత్రులు రెండు వందల మంది కుల, మత, రాజకీయాలకు అతీతంగా ఒకేచోట చేరి ఆటా, పాటలతో సరదాగా, ఉల్లాసంగా, ఉత్సాహంగా గడిపినట్లు తెలిపారు. ఎనభై ఏళ్ల పెద్దలతో పాటు, ఇరవై ఏళ్ల యువకులు ఎముకలు కొరికే చలిలో కూడా రెగ్యులర్ గా మున్నేరులో ఈతకొడుతూ శారీరకంగా ఆరోగ్యంగా ఉంటున్నారని, రోజువారీ మానసిక ఒత్తిడి నుండి ఉపశమనం పొందేందుకు ఆదివారం ఈ గెట్ టూ గెథర్ కార్యక్రమం నిర్వహించుకున్నట్లు పేర్కొన్నారు. ప్రతి ఏడాది వేసవిలో మున్నేరులో పురుషులు, మహిళలకు, బాల, బాలికలకు తమ మున్నేరు ఈత మిత్రుల అసోసియేషన్ తరఫున ఫ్రీగా ఈత నేర్పిస్తూ నీటి ప్రమాదల నుండి రక్షణ పొందడానికి వారికి తగిన జాగ్రత్తలు నేర్పుతున్నామని తెలిపారు. మున్నేరు గురుదక్షిణ బండ దగ్గర కరకట్ట నిర్మిస్తున్న సందర్భంగా మున్నేరు ఈత మిత్రుల సౌకర్యార్థం ఇరువైపులా మెట్లు నిర్మించాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రిటైరైన డిపిఆర్ఓ రమేష్, టీచర్లను, ఉద్యోగులను సన్మానించారు. ఈ గెట్ టూ గెథర్ ఆద్యాంతం డాన్స్ లతో అలరించారు. ఏన్నార్, సి.హెచ్ నర్సింహారావు డాన్స్ లు ఆకట్టుకున్నాయి. ఈ గెట్ టూ గెథర్ కార్యక్రమంలో మున్నేరు ఈత మిత్రుల అసోసియేషన్ బాధ్యులు కోదాటి గిరి, సీనియర్ స్విమ్మర్లు ఎక్సైడ్ బుజ్జి, బోజెడ్ల ప్రభాకర్, కనకం జనార్ధన్, మందపల్లి లక్ష్మణ్, ఆర్గానిక్ రాంరెడ్డి, కళ్యాణం కృష్ణయ్య, గుజ్జర్లపుడి వెంకటేశ్వరరావు, బొక్కా రాంరెడ్డి, ఏపూరి దామోదర్, కొనకంచి భద్రం, రిటైర్డ్ డీ.పీ.ఆర్.వో రమేష్, తూము శ్రీనివాసరావు, శోభన్, సూదగాని సురేందర్, మీరా భాయ్, ఆటోమొబైల్స్ జానీ, కొమరగిరి సుమన్, టేకుమట్ల హుస్సేన్, సుబ్రహ్మణ్యం, శర్మ, కమర్తపు గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్‌లో కుల సంఘ నాయకులతో కాంగ్రెస్ నేతల ఆత్మీయ సమ్మేళనం..











**కరీంనగర్ టౌన్ డిసెంబర్ 01(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ నగరంలో పలువురు కుల సంఘాల ముఖ్య నాయకులను కలవడంలో భాగంగా ఈరోజు ఆర్యవైశ్య సంఘ నాయకులు ఎలగందుల మునీందర్ నివాసంలో ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమంలో కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై. అంజన్ కుమార్ ని సంఘ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు.తదుపరి, అశోక్ నగర్‌లో ఎమ్మార్పీఎస్ నాయకులు, ఎస్సీ సెల్ అధ్యక్షులు లింగంపల్లి బాబు ఆధ్వర్యంలో సీనియర్ నాయకులను కలిసిన సందర్భంగా ప్రత్యేక సమ్మేళనం జరిగింది. అంతేకాదు, 9 బీసీ కుల సంఘాల ప్రతినిధులు, నాయి బ్రాహ్మణ సంఘ నాయకులు వెంకటస్వామి, కురుమ సంఘ మాజీ కార్పొరేటర్ బీర్ల బీరయ్య, మీసా రమాదేవి, గాండ్ల, పూసవేర్ల, మేరా, జంగ సంఘ నాయకులు, సంఘ భవనంలో అంజన్ కుమార్ ని ఘనంగా సన్మానించారు.స్థానిక మంచిర్యాల చౌరస్తాలోని "ద గోల్డెన్ ఏరీనా" ప్రారంభోత్సవాన్ని కూడా వైద్యులు అంజన్ కుమార్ తో ప్రారంభించారు.ఈ కార్యక్రమాలలో కాంగ్రెస్ నాయకులు మాజీ కార్పొరేటర్ పడిశెట్టి భూమయ్య, కంకణాల అనిల్, వీర దేవేందర్, ఇమ్రాన్, కొండ హరీష్, సిరిపురం మనోజ్, ఇమ్రాన్ గని, ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ఒక పక్క సింగరేణి,మరో పక్క చెత్త తగలబడ్డ కాలుష్యంతో పట్టణం దుర్గంధ వాసన





**పొమ్మనకుండా పొగబెడుతున్న వైనం**

**సత్తుపల్లి, డిసెంబర్ 01 (పిసిడబ్ల్యూ న్యూస్) :** సత్తుపల్లి పట్టణంలోని విరాట్ నగర్,ద్వారకాపురి, వెంగళరావు నగర్,కొత్త కొమ్మేపల్లి సింగరేణి సేంటెనరీ కాలనీలకు అత్యంత సమీపంలో మున్సిపాలిటీ వారు చెత్త వేసి తగలబెట్టడం వలన విపరీతమైన దుర్గంధం రావడం వాయు కాలుష్యంతో ప్రజలు ఇళ్ళలో ఉండడానికి ఇబ్బందులు పడుతున్నారు.ఒకపక్క సింగరేణి ఓపెన్ కాస్ట్ పుణ్యమా అని రోజంతా వాయు కాలుష్యం తో ప్రజలు ఇబ్బందులు పడుతూ రకరకాల గొంతు ఊపిరితిత్తుల సంబంధించిన రోగాల బారిన పడుతూ ఉంటే దానికి తోడు విరాట్ నగర్ సమీపంలోని క్రిస్టియన్ శ్మశాన వాటిక దగ్గరగా వ్యర్థాలను పారబోసి కాల్చడం వల్ల దుర్గంధ వాసనతో సమీప విరాట్ నగర్,ద్వారకాపురి, వెంగళరావు నగర్ కొత్త కొమ్మేపల్లి సేంటెనరీ కాలనీ వాసులు ఇళ్ళలో ఉండలేని పరిస్థితి ఏర్పడింది.పాత కొమ్మేపల్లి సమీపంలో చెత్త వేయడానికి గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడం జరిగింది కానీ మున్సిపాలిటీ వారు మాత్రం ఆ డంపింగ్ యార్డ్ ఉపయోగించకుండా పట్టణానికి సమీపంలో జనావాసాల మధ్య పట్టణంలో సేకరించిన చెత్త వేసి తగలబెట్టడం వలన ప్రజలకు తీవ్రమైన అసౌకర్యం కలుగుతుంది అని పట్టణ ప్రజలు చెబుతున్నారు.ఇప్పటికైనా అధికారులు నిర్లక్ష్యం వీడి ప్రజల ఆరోగ్యం కోసం పట్టణంలో సేకరించిన చెత్తను పాత కొమ్మేపల్లి సమీపంలో ఉన్న డంపింగ్ యార్డ్ కు తరలించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని పట్టణ వాసులు కోరుతున్నారు.

# బిఆర్ఎస్ పార్టీలో చేరిన దుబ్బాక చందు

**బిఆర్ఎస్ పార్టీలో పలువురు చేరిక**



**సత్తుపల్లి,డిసెంబర్ 1 (పిసిడబ్ల్యూ న్యూస్)** :మండల పరిధిలో సదాశివునిపేట గ్రామానికి చెందిన దుబ్బాక చందు, యశోద దంపతులు సత్తుపల్లి లోని క్యాంపు కార్యాలయంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ చేరారు. ఈ సందర్భంగా సండ్ర వెంకట వీరయ్య పలు కుటుంబాలు పార్టీలో చేరడంతో వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సదాశివుని పేట నుండి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా సండ్ర ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తుంబూరు దామోదర్ రెడ్డి, కాలినేని వెంకటేశ్వరరావు, వినుకొండ వెంకటరామయ్య, మరిడు శివ తదితరులున్నారు.

# వరంగల్ బల్దియాలో రూ.130 కోట్ల అభివృద్ధి పనులకు ఆమోదం తెలిపిన కౌన్సిల్.....




**● మేయర్ అధ్యక్షతన బల్దియా సర్వ సభ్య సమావేశం.... ● పాల్గొన్న శాసన మండలి,శాసనసభ్యులు కార్పొరేటర్లు...**




**హన్మకొండ,డిసెంబర్ 1 (పీసీడబ్ల్యూ న్యూస్) :** వరంగల్ బల్దియా ప్రధాన కార్యాలయంలో నగర మేయర్ గుండు సుధారాణి అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం జరిగింది ఈ సందర్భం గా కౌన్సిల్ 39 అంశాలకు, రూ.130 కోట్ల అభివృద్ధి పనులకు ఆమోదం తెలిపింది. సమావేశం లో శాసనమండలి సభ్యులు బసవరాజు సారయ్య వరంగల్ (పశ్చిమ) శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు కార్పొరేటర్లు పాల్గొన్నారు.ముందుగా ఇటీవల మృతి చెందిన ప్రముఖ సహజ కవి అందెశ్రీ తో పాటు మాజీ కౌన్సిలర్ బైరీ సాంబయ్య లకు కౌన్సిల్ లో నివాళులు అర్పించారు. ఇటీవల మొంథా తుఫాన్ వరదల వల్ల వరంగల్ మహా నగరపాలక సంస్థలోని కాలనీలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయని మేయర్ గుండు సుధారాణి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హుటా హుటిన ఏరియల్ సర్వే నిర్వహించి వరంగల్ నగరానికి చేరుకొని పలు ప్రాంతాల్లో వరద బాధిత కుటుంబాలను ప్రత్యక్షంగా కలుసుకొని వారికి అండగా ఉన్నారన్నారు.. వరదల్లో నష్టపోయిన ఓరుగల్లు నగర ప్రజలకు సహాయం చేస్తానని ఇచ్చిన మాటను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిలుపుకొన్నారు. వరద వల్ల దెబ్బతిన్న ఒక్కొక్క ఇంటికి 15,000/- వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందజేయాలని ఉత్తర్వులు జారీ చేశారన్నారు. దినితోపాటుగా వరద బాదిత కుటుంబాలకు ఒక నెల రేషన్ అదనంగా మంజూరు చేశారన్నారు. ఆదేశించారు. త్వరలోనే వరద ముంపు శాశ్వత నివారణ పనులు ప్రారంభం కానున్నాయన్నారు.అమృత 2.ఓ పథకం ద్వారా వరంగల్ నగరానికి 551 కోట్ల రూపాయలు మంజూరయ్యాయన్నారు.ఈ నిధులతో రానున్న 20 ఏళ్ల అవసరాలకు అనుగుణంగా తాగు నీటి సరఫరా పనులు 24/7 నీటి సరఫరా పనులకు డి.పి.ఆర్.లు సిద్ధమవుతు న్నాయన్నారు. వరంగల్ నగర ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించడమే లక్ష్యంగా పనులు చేపట్టాలని నిర్ణయించడం జరిగిందన్నారు. నగర అభివృద్ధి పథకం కింద వరంగల్ మహా నగర పాలక సంస్థకు ప్రతిపాదనలు పంపిన తదుపరి 50 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేశారన్నారు.భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టుటకు రాష్ట్ర ప్రభుత్వం సహకారం అందిస్తుందని తెలియజేస్తున్నానన్నారు. ఈ 50 కోట్ల రూపాయల నిధులతో నగరానికి బహులార్థకంగా ఉపయోగపడే పనులు ప్రతిపాదించడం జరుగుతోందన్నారు.వరంగల్ మహా నగరాన్ని చెత్త రహిత నగరంగా తీర్చిదిద్దడానికి అడుగులు పడ్డాయి. 66 డివిజన్లలో ఇళ్ల వద్దనే తడి పొడి చెత్తను వేరు చేసేందుకు 198 మంది వాలంటీర్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. విరు ప్రతి ఇంటికి వెళ్లి తడి పొడి చెత్త సేకరణ పై ప్రజల్లో అవగాహన కల్పించి చెత్త సేకరణకు తోడ్పడుతారు. ఈరోజు కౌన్సిల్ లో దిన్ని లాంచనంగా ప్రారంబించుకుంటున్నామన్నారు. చెత్త శుద్ధికరణకు ముందడుగు వేస్తున్నాం. నగరంలోని ప్రధాన రోడ్లు కూడల్లులో చెత్త తరలింపుకు ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేయడం జరిగిందన్నారు. వరంగల్ మహానగరాన్ని క్లీన్ అండ్ గ్రీన్ సిటీగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు అమలు చేశామన్నారు. దేశంలో శుభ్రత నగరాలుగా పేరుగాంచిన ఇండోర్, జైపూర్లను ఇటీవల మేయర్ కార్పొరేటర్ బృందం అధికారులతో కలిసి సందర్శించడం జరిగిందన్నారు. అక్కడ అమలు చేస్తున్న విధానాలను పరిశీలన చేయడం జరిగిందన్నారు. ఇండోర్ సిటీలో అమలవుతున్న సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ విధానాలను వరంగల్లో కూడా అమలు చేయడం జరుగుతోందన్నారు.ఈ సమావేశం లో కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్ మసూద్ తో పాటు బల్దియా ఇంజనీరింగ్ శానిటేషన్ హార్టికల్టర్ టౌన్ ప్లానింగ్ విపత్తు ప్రతిస్పందన విభాగ ఉన్నతాధికారులతో పాటు ఎన్ పి డి సి ఎల్, పబ్లిక్ హెల్త్ విభాగాల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీవో ఆఫీస్ పైకి ఎక్కి యువకుడి ఆత్మహత్యాయత్నం



**తల్లాడ, డిసెంబర్ 01 (పిసిడబ్ల్యూ న్యూస్) :** తన భార్యను కాపురాన్ని పంపించాలంటూ సోమవారం ఎంపీడీవో కార్యాలయం పైకి ఎక్కి ఆత్మహత్యాయత్నం చేసుకుంటానని బెదిరించాడు. పలుమార్లు బ్లేడుతో చేతి పై గాయాలు చేసుకున్నాడు. తల్లాడ మండలం కుర్నవెల్లి గ్రామానికి చెందిన మాడుగుల గోపి అదే మండలము మల్లారం గ్రామానికి చెందిన ఓ యువతి తో వివాహం అయింది. మూడు రోజుల క్రితం భార్య భర్తలు మధ్య గొడవలు రావడంతో గోపి తన భార్యను కొట్టడంతో తల్లాడ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసి పుట్టింటికి వెళ్ళింది. గోపిని పోలీస్ స్టేషన్ కు పిలిపించడంతో తనకు ఎటువంటి న్యాయం జరగలేదని తన భార్యను కాపురానికి పంపించాలని బాధితుడు బిల్డింగ్ పైకి ఎక్కినానని తెలిపాడు. సమాచారం తెలుసుకున్న తాసిల్దార్ కరుణాకర్ రెడ్డి, ఎంపీడీవో సురేష్ బాబు, పోలీసులు, స్థానికులు అక్కడ చేరుకొని సర్ది చెప్పడంతో యువకుడు కిందికి దిగి వచ్చాడు. విషయం తెలుసుకున్న భార్య కూడా తన తల్లిదండ్రులతో అక్కడకి రావడంతో వివాదం సద్దుమణిగింది.

# గ్రీన్ ఫీల్డ్ హైవే పై పశువుల ఆటో బోల్తా...






**పెనుబల్లి, డిసెంబర్ 01 (పిసిడబ్ల్యూ న్యూస్) :** పెనుబల్లి మండల పరిధిలోని కుప్పెనకుంట్ల హైవే వద్ద పశువుల లోడ్ తో వెళుతున్న ఆటో సోమవారం రాత్రి బోల్తా కొట్టింది. సత్తుపల్లి వైపు నుండీ ఖమ్మం వైపు వెళుతున్న ఆటో కుప్పెనకుంట్ల ఎగ్జిట్ పాయింట్ వద్ద రోడ్డుపై వున్న దాన్యం కుప్పను తప్పించే క్రమంలో ఆటో బోల్తా కొట్టింది. దీంతో ఆటో లోని ఆవులకు తీవ్ర గాయాలు అయ్యాయి. ఆటోలో వున్న స్పేర్ టైర్ పక్కనే వెళుతున్న ద్విచక్ర వాహన దారుడికి తగిలి తీవ్రగాయాలు అయ్యాయి. క్షతగాత్రుడిని స్థానికులు పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విఎమ్ బంజర్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు.

# పేదలకు ఇందిరమ్మ ఇండ్లే ఆసరా

**● ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాల్లో ఎమ్మెల్యే రాగమయి**









**సత్తుపల్లి, డిసెంబర్ 1 (పిసిడబ్ల్యూ న్యూస్) :** సత్తుపల్లి పట్టణ మున్సిపల్ పరిధిలోని మసీద్ రోడ్ 4వ వార్డ్ లో పొదిలి రవికుమార్, కొవ్వూరి నాగరాజు, షేక్ ఆరిఫ్, పెదగొండ్ల కృష్ణ మోహన్, ఉత్తరవెల్లి చిట్టెమ్మ, జూపూడి సుజా హెలెన్ ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి శుభాకాంక్షలు తెలియజేశారు. పేద ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు అందించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకి, రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి, తుమ్మల నాగేశ్వరావుకి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్, మున్సిపల్ కమీషనర్ నరసింహ, సత్తుపల్లి వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్, హౌసింగ్ ఏఈ, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ తోట సుజలా రాణి, మాజీ కౌన్సిలర్స్ పద్మ జ్యోతి, దూదిపాల రాంబాబు, నాగుల్ మీరా, సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహ రావు, చల్లగుళ్ల కృష్ణయ్య, కామల్ పాషా, మోరీశెట్టి సాంబశివరావు, గఫర్, ఇనుపనూరి శ్రీను, భూషణం,ఇందిరమ్మ కమిటీ, సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కాలనీ ప్రజలు, ఎన్ఎస్యుఐ నాయకులు పాల్గొన్నారు.

# డిట్వా తుఫాన్‌తో జాగ్రత్త

**- రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి: వ్యవసాయశాఖ అధికారిణి రూప**



**కల్లూరు, డిసెంబర్ 1 (పిసిడబ్ల్యూ న్యూస్) :** డిట్వా తుఫాన్ తో జాగ్రత్త, రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయశాఖ అధికారిణి రూప తెలిపారు. డిట్వా తుఫాన్ ప్రభావం ఖమ్మం జిల్లా సహా కల్లూరు మండలంపై కూడా ఉండే అవకాశం ఉన్నట్లు ఆదివారం తెలంగాణ వాతావరణ శాఖ తెలియజేసిం దన్నారు. ఆమె మాట్లాడుతూ... ఈ రోజు నుండి వచ్చే మూడు రోజుల పాటు మండలంలో వర్షాలు కురిసే అవకాశమున్న ందున రైతు సోదరులు తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. కొత్తగా వరి కోతలు వాయిదా వేయాలని అన్నారు. ఇప్పటికే కోసిన ధాన్యాన్ని కాపాడుకునేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలని అన్నారు. ఆరబెట్టిన ధాన్యాన్ని పోగేసి టార్పాలిన్‌తో కప్పుకోవాలని, ధాన్యం బస్తాలను నేలపై నేరుగా పెట్టకుండా ప్యాలెట్, రేకులపై ఉంచాలని సూచించారు. తడి, తేమ ఎక్కువగా చేరకుండా ధాన్యాన్ని ఎత్తైన, సురక్షిత ప్రదేశంలో ఉంచాలని రైతు సోదరులు తగిన జాగ్రత్తలు తీసుకోని పంట నష్టపోకుండా కాపాడుకోవాలని అన్నారు.

# ఎయిడ్స్ అనేది అంటువ్యాధి కాదు





**చిట్యాల డిసెంబర్ 1 (పిసిడబ్ల్యు న్యూస్ ):** చిట్యాల మండల కేంద్రంలో ఉన్న ఆదర్శ పాఠశాల కళాశాలలో డిసెంబర్ ఫస్ట్ ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం పురస్కరించుకొని పాఠశాల కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ నీలం రవీందర్ సమక్షంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వాసన వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని జరుపుకున్నారు ఈ సందర్భంగా ఎయిడ్స్ గురించి శివ మాట్లాడుతూ ఎయిడ్స్ అనేది ఒక అంటువ్యాధి కాదని అది వివిధ పద్ధతుల ద్వారా ప్రజలకు సోకుతుందని వాటి వివరాలను వెల్లడించారు ఇతరులు వాడినటువంటి బ్లేడ్స్ గాని రక్తమార్పిడి ద్వారా గాని ఎయిడ్స్ అనేది అంటుకుంటుందని దీని వలన మన శరీరంలో ఉన్నటువంటి హ్యూమన్ పవర్ తగ్గిపోయి అనారోగ్యానికి గురవుతామని అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# సత్తుపల్లినుండి వాడపల్లికి ప్రతి శుక్రవారం డీలక్స్ బస్సు: డిపో మేనేజర్ ఊటుకూరి సునీత




**సత్తుపల్లి, డిసెంబర్ 1 (పిసిడబ్ల్యు న్యూస్) :**సత్తుపల్లి డిపో నుండి ఆంధ్రప్రదేశ్ లోని వాడపల్లికి ప్రతి శు క్రవారం రాత్రి 10 గంటలకు ప్రత్యేక డీలక్స్ బస్సు ఏర్పాటు చేసినట్లు సత్తుపల్లి డిపో మేనేజర్ ఊటుకూరి సునీత సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సత్తుపల్లి డిపో నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పుణ్యక్షేత్రమైన వాడపల్లి ప్రతి శుక్రవారం డీలక్స్ బస్సు నడుపుటకు ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. శు క్రవారం రాత్రి 10 గంటలకు సత్తుపల్లి బస్టాండ్ నుండి డీలక్స్ బస్సు బయలుదేరి వాడపల్లి చేరుకుంటుందని. దర్శనానంతరం ఉదయం 8 గంటలకు వాడపల్లి నుండి బస్సు బయలుదేరుతుందని అన్నారు. చార్జీ పెద్దలకు 630 రూపాయలు పిల్లలకు 340 నిర్ణయించినట్లు ఆమె తెలిపారు. ఆన్లైన్ రిజర్వేషన్ ద్వారా టికెట్లను బుకింగ్ చేసుకోవచ్చునని అన్నారు. రిజర్వేషన్ నెంబర్ 68515 నంబర్తో టికెట్ల బుకింగ్ చేసుకోవచ్చు అన్నారు. సత్తుపల్లి డిపో పరిధిలోని భక్తులందరూ ఈ సదా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా డిపో మేనేజర్ కోరారు. మరిన్ని వివరాలకు 9866619189,9550767375, 9959225962 లను సంప్రదించవచ్చునని అన్నారు.

# ఐక్య క్రిస్మస్ సంబరాలకు రండి

**ఐడిసి చైర్మన్ మువ్వకు ఆహ్వానం**

**ఎఐసిసి రాష్ట్ర అధ్యక్షులు ఎనోష్ కుమార్**



**కల్లూరు, డిసెంబర్ 01 (పిసిడబ్ల్యూ న్యూస్) :**కల్లూరులో డిసెంబర్ 9న జరిగే ఐక్య క్రిస్మస్ సంబరాలకు తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వ విజయబాబు ను రావాలని క్యాంప్ కార్యాలయంలో ఏఐసిసి రాష్ట్ర అధ్యక్షులు ఎనోష్ కుమార్ ఆహ్వానాన్ని అందజేశారు. ఎనోష్ కుమార్ మాట్లాడుతూ ఐక్య క్రిస్మస్ సంబరాలకు అంతర్జాతీయ సువార్తికులు యంగ్ హోలీ టీం వ్యవస్థాపకులు డాక్టర్ జాన్ వెస్లీ రానున్నారనీ అన్నారు. ఏఐసీసీ నాయకులు ప్రేమ పూర్వక ఆహ్వానాన్ని అందించడంతో వారు సాను కూలంగా స్పందించి క్రిస్మస్ సంబరాలకు వస్తానని వారు తెలిపారు మీడియా సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి డేవిడ్ రాజు, నియోజకవర్గ కన్వీనర్ కెనడి రాజు, ఉపాధ్యక్షులు పెరుమాళ్ళ దయాకర్, ప్రధాన కార్యదర్శి మోదుగు జాన్ పరంజ్యోతి, సలహాదారులు తెల్లూరి సంజీవరావు, సుందర్ రాజు, ఐక్య క్రిస్మస్ సంబరాల కోశాధికారి ఆదూరి రాజశేఖర్ పలువురు పాల్గొన్నారు.

# ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం



**కల్లూరు, డిసెంబర్ 1 (పిసిడబ్ల్యూ న్యూస్) :** కల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు సోమవారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా విద్యాధికారి డాక్టర్ నవ్యకాంత్ పేషెంట్లకు ఎయిడ్స్ వ్యాధి నివారణ, వ్యాధి సంక్రమించే విధానం గురించి వివరించడం జరిగినది. హెచ్ఐవి ఎయిడ్స్ అనేవి అపరిచిత వ్యక్తులతో జరిపే లైంగిక సంబంధాలు వల్ల, అపరిచిత పరీక్షించని రక్త మార్పిడి వల్ల, స్టెరిలైజ్ చేయని సిరంజీల వల్ల, గర్భిణీ స్త్రీ నుండి బిడ్డకు ఈ వ్యాధి సోకే ప్రమాదం ఉందని తెలిపారు. ఈ వ్యాధి రాకుండా ఉండాలంటే ప్రజలందరూ అప్రమత్తతో ఉండాలని, అపరిచిత వ్యక్తులతో లైంగిక సంబంధాలు లేకుండా ఉండాలి అన్నారు. గుర్తింపు కలిగిన రక్త పరీక్షా కేంద్రాల నుండి మాత్రమే రక్త మార్పిడి చేయించుకోవాలని అన్నారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, అదేవిధంగా ప్రతి గర్భిణీ స్త్రీ గర్భిణీ అయిన వెంటనే తను ఆమె భర్తకు తప్పకుండా రక్త పరీక్షలు చేయించుకోవాలి అని అన్నారు. అందువల్ల పుట్టబోయే బిడ్డకు ఎయిడ్స్ వ్యాధి రాకుండా ఉంటుందని తెలిపారు. నిశ్శబ్దాన్ని చేదించాలి, ఎయిడ్స్ గురించి చర్చించాలని, ఎయిడ్స్ వ్యాధిని ద్వేషించాలి కానీ ఎయిడ్స్ రోగులను కాదని అన్నారు. ప్రతి ఒక్కరురక్తదానం చేసి ప్రాణాలను కాపాడాలని కోరారు. ఆరోగ్యమే మహాభాగ్యమనిమత్తు పదార్థాలకు బానిస కాకుండా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అఖిల, పల్లె ధవాఖాన వైద్యులు డాక్టర్ వినీత్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ బి.ఎ. రాణి, హెల్త్ సూపర్వైజర్ రామారావు, వైద్యసిబ్బంది చార్లెస్, మేరీ మార్గరేట్, సుహాసిని, చంద్రలీల, అనూష, రవి, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

# చల్లగుళ్ల నారాయణరావుకు నివాళు లర్పించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర





**సత్తుపల్లి, డిసెంబర్ 1 (పిసిడబ్ల్యూ న్యూస్) :**పట్టణానికి చెందిన చల్లగుళ్ల నారాయణరావు ఇటీవల మరణించగా వారి నివాసానికి వెళ్లి చిత్రపటానికి పూలమాలలతో సోమవారం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య నివాళులర్పించినారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పరమర్శించినారు. వీరితో పాటు మాజీ మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, పట్టణ అధ్యక్షుడు షేక్ రఫీ, ప్రధాన కార్యదర్శి మల్లూరు అంకంరాజు, చంద్ పాషా, అద్దంకి అనిల్, వల్లభనేని పవన్, పర్వతనేని వేణు, గాదె సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాటేపల్లిని పరామర్శించిన సండ్ర



**కల్లూరు, డిసెంబర్ 1 (పిసిడబ్ల్యూ న్యూస్) :**ఇటీవల అనారోగ్యానికి గురై ఖమ్మం హాస్పిటల్ నందు వైద్యం చేయించుకుని కల్లూరు లోని తన స్వగృహం నందు విశ్రాంతి తీసుకుంటున్న కల్లూరు పట్టణానికి చెందిన ఆర్యవైశ్య జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు కాటేపల్లి కిరణ్ కుమార్ ను బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య పరామర్శించినారు. ఈ సందర్భంగా కిరణ్ యొక్క యోగ క్షేమాలు తెలుసుకొని, ఆరోగ్యం కొరకు తగిన విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. కట్టా అజయ్ బాబు, లక్కినేని రఘు, మేకల కృష్ణ, కాటేపల్లి రజనీకాంత్, చారుగుండ్ల సందీప్, కమ్లి, టైలర్ ప్రసాద్ కొరకొప్పు ప్రసాద్,రావుఫ్, దార్ల నర్సింహా రావు, జమలయ్య, ఖమ్మం పాటి రమేష్, సిహెచ్ కిరణ్, సామేలు, ఏనుగుల అంజి, మౌర్య, పాల్గొన్నారు.

# కొర్రపాటి జాన్‌కు నివాళు లర్పించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర

**సత్తపల్లి,డిసెంబర్ 1 (పిసిడబ్ల్యూ న్యూస్) :**పట్టణానికి చెందిన కొర్రపాటి సల్మన్ రాజ్ తండ్రి జాన్ ఇటీవల మరణించగా వారి నివాసానికి వెళ్లి చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను సోమవారం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పరామర్శించారు. ఈ సందర్భంగా సండ్ర వెంకట వీరయ్య, సాల్మన్ రాజ్ వారి సోదరులైన వసంతరావు, ప్రకాష్ రావులకు ఇతర కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వీరితో పాటు మాజీ మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, పట్టణ అధ్యక్షుడు షేక్ రఫీ, ప్రధాన కార్యదర్శి మల్లూరు అంకంరాజు, చంద్ పాషా, అద్దంకి అనిల్, వల్లభనేని పవన్, పర్వతనేని వేణు, కృష్ణ పాల్గొన్నారు.




# పార్టీని నమ్ముకుని కష్టపడే వారికే పదవులు

● ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి









**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 1 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఖమ్మం నగరంలోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నూతన డిసిసి అధ్యక్షులుగా నూతి సత్యనారాయణ గౌడ్ ఎన్నికైన మొట్టమొదటిసారి ఖమ్మం కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి వస్తున్న సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించారు. సోమవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ అధ్యక్షతన నూతన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ వారికి తగిన గుర్తింపు పదవులు దక్కుతాయని అందులో భాగంగానే నూతన అధ్యక్షులుగా నూతి సత్యనారాయణ గౌడ్‌కు అవకాశం దక్కిందని అన్నారు**పార్టీని నమ్ముకుని కష్టపడే వారికే పదవులు : మంత్రి తుమ్మల** డీసీసీ అధ్యక్షుడు సత్యనారాయణ గౌడ్ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో మంత్రి తుమ్మల మాట్లాడుతూ... నలబై ఏళ్ల రాజకీయ జీవితంలో ఇతర పార్టీల్లో ఉన్నపుడు కూడా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులతో మంచి సంబంధాలున్నాయన్నారు. పార్టీని నమ్ముకుని కష్టపడే వారికే కాంగ్రెస్ పార్టీలో పదవులు దక్కుతాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నూతన జిల్లా కార్యాలయం డిప్యూటీ సీఎం భట్టి సూచనలతో నిర్మాణం జరగాలన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ శ్రేణులు ఐక్యంగా పని చేయాలన్నారు. దేశంలోనే తొలి ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ రేపు సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభోత్సవం చేస్తారు. దేశ ఆర్థిక ప్రగతికి బాటలు వేసిన మాజీ ప్రధాని స్వర్గీయ మన్మోహన్ సింగ్ పేరుతో ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ ఏర్పాటు అయ్యిందని అన్నారు.రేపటి సీఎం రేవంత్ రెడ్డి పర్యటనకు కాంగ్రెస్ శ్రేణులు తరలి రావాలన్నారు. అందరికీ సంక్షేమం, అందరికీ అబివృద్ధి సీఎం రేవంత్ రెడ్డి ప్రజాపాలన లక్ష్యం అన్నారు**డిసిసిగా సమన్వయంతో పనిచేయండి : మంత్రి పొంగులేటి** జిల్లా కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షుడిగా నూతి సత్యనారాయణ గౌడ్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఖమ్మం సంజీవ్ రెడ్డి భవన్‌లో జరిగిన ప్రమాణ స్వీకారం కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపింది. ప్రమాణ స్వీకార కార్యక్రమంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో పాటు తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి నూతన అధ్యక్షుడికి పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభా కార్యక్రమంలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కార్యకర్తలందరికీ భరోసా ఇస్తూ... వారికి తగిన ప్రాధాన్యత కల్పిస్తున్నామని అన్నారు. ఇదే విధంగా ఖమ్మం జిల్లాలో నూతన అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్ పార్టీకి అట్టిపెట్టుకుని ఉన్న నాయకులు, కార్యకర్తలందరికీ సమ ప్రాధాన్యత ఇచ్చి సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యమానికి ముఖ్య అతిథిలుగా తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు,తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,రెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి,శాసనసభ సభ్యులు మట్టా రాగమయి, మాలోత్ రాందాస్ నాయక్,నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు మహ్మద్ జావేద్ నూతన నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, శాసనసభ మాజి సభ్యులు కొండబాల కోటేశ్వరరావు, శాసనమండలి మాజి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు, బాలసాని లక్ష్మీనారాయణ నగర మేయర్ పునుకొల్లు నీరజ, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, చేనేత,హస్తకళల అభివృద్ధి చైర్మన్ నాయుడు సత్యనారాయణ, జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు వేజండ్ల సాయి కుమార్,దొబ్బల సౌజన్య, సయ్యద్ గౌస్, మొక్కా శేఖర్ గౌడ్ , బొడ్డు బొందయ్య,కార్పొరేటర్లు మలీదు వేంకటేశ్వరరావు, రాపర్తి శరత్, కమర్థపు మురళి, నగర కాంగ్రెస్ అనుబంధ సంఘ సభ్యులు బాణాల లక్ష్మణ్, షేక్ అబ్బాస్ బేగ్ జిల్లా లోని బ్లాక్,మండల, పట్టణ అధ్యక్షులు పాల్గొన్నారు.

# ఉరవకొండలో మంత్రి పయ్యావుల కేశవ్ 'ప్రజా దర్బార్'

● ప్రజల అర్జీలను స్వీకరించిన ఆర్థిక మంత్రి




**ఉరవకొండ డిసెంబర్ 1 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఉరవకొండ పట్టణంలోని మంత్రి కార్యాలయంలో రాష్ట్ర ఆర్థిక మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ సోమవారం "ప్రజా దర్బార్" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి కేశవ్ స్వయంగా ప్రజలు మరియు స్థానిక నాయకుల నుంచి అసంపూర్తిగా ఉన్న సమస్యలు, అభివృద్ధి పనులు, వ్యక్తిగత మరియు సామాజిక సమస్యలకు సంబంధించిన అర్జీలను స్వీకరించారు. తక్షణమే పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలుప్రజా దర్బార్‌లో అనేక మంది సామాన్య పౌరులు తమ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. సమస్యల వినతి: పౌరులు ముఖ్యంగా భూ సమస్యలు, ప్రభుత్వ పథకాలు, పెన్షన్లు, రోడ్లు, తాగునీరు వంటి మౌలిక వసతుల సమస్యలపై మంత్రికి వినతి పత్రాలు సమర్పించారు. మంత్రి స్పందన: ప్రతి అర్జీని మంత్రి కేశవ్ ఓపికగా పరిశీలించారు. పరిష్కారం చూపడానికి వీలైన సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు అధికారులకు అక్కడికక్కడే ఫోన్ ద్వారా లేదా రాతపూర్వకంగా ఆదేశాలు జారీ చేశారు. విధానపరమైన సమస్యలను పరిశీలించి, వీలైనంత త్వరగా న్యాయం చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. లక్ష్యం: ప్రజా దర్బార్ నిర్వహించడం ద్వారా ప్రజలకు ప్రభుత్వానికి మధ్య దూరాన్ని తగ్గించి, సమస్యలను మరింత వేగంగా మరియు పారదర్శకంగా పరిష్కరించడమే తమ ప్రధాన లక్ష్యమని మంత్రి కేశవ్ ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అధికారులు పాల్గొన్నారు.

# నక్క బ్లెస్సీకి నివాళులు

– కుటుంబ సభ్యులకు నగదు సహాయం




**సత్తుపల్లి, డిసెంబర్ 01 (పిసిడబ్ల్యూ న్యూస్) :**సత్తుపల్లి మండలం కిష్టారం గ్రామంలోని అంబేద్కర్ నగర్ కాలనీకి చెందిన నక్క మోష, సుజాత ల కుమార్తె నక్క బ్లెస్సి ఇటీవల కాలంలో అనారోగ్యం కారణంగా మృతి చెందిన విషయం తెలిసిందే. దశదిన కర్మకు హాజరై నక్క బ్లెస్సీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి వారి కుటుంబానికి కిష్టారం ఓపెన్ కాస్ట్ సింగరేణి కార్మికులు, డి ఎల్ ఆర్ కార్మికులు,సింగరేణి అధికారులు మానవతా దృక్పథంతో వారికి 39,300 రూపాయలు వితరణగా ఇవ్వడం జరిగింది. కిష్టారం ఓసి ఉద్యోగులు, ఐఎన్టియుసి ఫిట్ సెక్రటరీ గాజెబాలాజీ, రాజేశ్వరరావు, అల్లి శీను, శ్రీనాథ్ కేడియం, రంగినేని శ్రీనాథ్, కే కోటేశ్వర్, షేక్ అజ్మత్ , షేక్ బాజీ తదితరులు పాల్గొన్నారు.

# హెల్ప్ డెస్క్‌ను సందర్శించిన సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్



**సత్తుపల్లి, డిసెంబర్ 01 (పిసిడబ్ల్యూ న్యూస్) :**స్థానిక సంస్థలకు డిసెంబర్ నెలలో 17 న ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఎన్నికలకు సంబంధించి అభ్యర్థుల నామినేషన్లు,ఎన్నికల ఏర్పాట్లు పరిశీలించడానికి సత్తుపల్లి పట్టణంలోని స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో సోమవారం కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ ఎంపీడీవో ఆఫీస్ లో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ను సందర్శించినారు.పోలింగ్ స్టేషన్ వారిగా మెటీరియల్ సెగ్రేషన్ చేస్తున్నామని ఎంపీడీవో తెలియజేశారు. అదే విధంగా కిష్టారం గ్రామ పంచాయతీ క్లస్టర్ ను కూడా విజిట్ చేశారు. సత్తుపల్లి ఎంపీడీవో,సత్తుపల్లి తాహసిల్దార్, మాస్టర్ ట్రైనీ మధు, ఎంపీవో, కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# గెలుపే లక్ష్యంగా పనిచేస్తా: బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పాలెపు



**కల్లూరు, డిసెంబర్ 01(పిసిడబ్ల్యూ న్యూస్) :**చెన్నూరు పంచాయతీ ఎస్సీ జనరల్ కు రిజర్వ్ అవ్వటంతో సత్తా ఉన్న అభ్యర్థులను నిలబెట్టి అభ్యర్థుల గెలుపు కోసం పనిచేస్తానని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పాలెపు రామారావు అన్నారు. చెన్నూరు గ్రామపంచాయతీలో నిర్వహించిన బిఆర్ఎస్,సీపీఎం పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. డిసెంబర్ 3 నుండి గ్రామపంచాయతీ ఎన్నికలకు నామినేషన్ పర్వం మొదలవుతున్న నేపథ్యంలో చెన్నూరు గ్రామం నుండి సర్పంచ్ అభ్యర్థిగా ఎవరని నిర్ణయించాలనే అంశంపై సమావేశంలో ప్రసంగించారు. అందరూ కలిసికట్టుగా పని చేసి అభ్యర్థిని గెలిపించుకోవాలని కార్యకర్తలకు సూచించారు. సిపిఎం ,బిఆర్ఎస్ పొత్తులో భాగంగా సరైన అభ్యర్థిని పోటీల్లో నిలబెట్టాలని సమావేశంలో తీర్మానం చేశారు. సిపిఎం మండల కార్యదర్శి మాదాల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జరుగుతున్న పంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి తమ పార్టీ మద్దతు ఉంటుందని రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు బిఆర్ఎస్ పార్టీతో కలిసి పని చేస్తామని అన్నారు. సీనియర్ నాయకులు చెన్నారావు, బిఆర్ఎస్,సీపీఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

PCW తెలుగు దినపత్రిక



# ‘స్పిరిట్’లో ఐటమ్ బాంబ్



రెబల్ స్టార్ ప్రభాస్, సెన్సేషనల్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్ అనగానే అంచనాలు ఏ రేంజ్ లో ఉంటాయో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. మాస్, యాక్షన్, వయొలెన్స్.. ఇవే గుర్తొస్తాయి. కానీ ఈ సినిమాలో గ్లామర్ టచ్ కూడా గట్టిగానే ఉండబోతోందని తాజా సమాచారం. వంగా ప్లాన్ చేస్తున్న ఆ స్పెషల్ ఎలిమెంట్ ఇప్పుడు ఇండస్ట్రీలో హాట్ టాపిక్ గా మారింది. యాక్షన్ కు కాస్త విరామం ఇస్తూ, ఆడియన్స్ ను ఉర్రూతలూగించడానికి ఒక క్రేజీ ప్లాన్ వేశారు. పాన్ ఇండియా సినిమా అన్నాక ఒక స్పెషల్ సాంగ్ ఉండటం ఈ మధ్య కామన్ అయిపోయింది. అదిరిపోయే బీట్స్, మాస్ స్టెప్పులు ఉంటేనే ఆడియన్స్ కు ఆ కిక్ వస్తుంది. ఇప్పుడు ‘స్పిరిట్’లో కూడా అలాంటి ఒక మాస్ నంబర్ ను ప్లాన్ చేశారట. దీనికోసం టాలీవుడ్ భామలను కాకుండా, బాలీవుడ్ నుంచి ఒక టాలెంటెడ్ అండ్ గ్లామరస్ బ్యూటీని రంగంలోకి దింపుతున్నట్లు తెలుస్తోంది. లేటెస్ట్ టాక్ ప్రకారం.. ఈ సినిమాలో స్పెషల్ సాంగ్ కోసం బాలీవుడ్ బ్యూటీ హుమా ఖురేషిని సంప్రదించినట్లుతెలుస్తోంది. గ్లామర్ తో పాటు నటనలోనూ మంచి గుర్తింపు ఉన్న హుమా, ప్రభాస్ పక్కన చిందేస్తే ఆ జోష్ వేరే లెవెల్ లో ఉంటుంది. ఆమె కూడా ఈ భారీ ప్రాజెక్ట్ లో భాగం కావడానికి, ముఖ్యంగా ప్రభాస్ తో స్క్రీన్ షేర్ చేసుకోవడానికి సానుకూలంగా స్పందించిందని టాక్. హుమా ఖురేషికి సౌత్ ఇండస్ట్రీ కొత్తేమీ కాదు. గతంలో రజినీకాంత్ ‘కాలా’, అజిత్ ‘వలిమై’ వంటి సినిమాల్లో నటించి మెప్పించింది. అయితే ఒక పూర్తి స్థాయి మాస్ మసాలా సాంగ్ లో, అదీ ప్రభాస్ లాంటి కటౌట్ పక్కన ఆడిపాడటం అంటే ఆమె క్రేజ్ మరింత పెరగడం ఖాయం. సందీప్ వంగా మార్క్ టేకింగ్ లో ఈ పాట ఎంత వెరైటీగా, ఎంత బోల్డ్ గా ఉంటుందో అని ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ప్రభాస్ ఇప్పటికే బల్క్ డేట్స్ ఇచ్చి ఫుల్ బిజీగా ఉన్నారు. ఈ స్పెషల్ సాంగ్ ను షూట్ చేయడానికి త్వరలోనే ఒక ప్రత్యేకమైన సెట్ వేయనున్నారట. మ్యూజిక్ డైరెక్టర్ హర్షవర్ధన్ రామేశ్వర్ ఇప్పటికే దీనికోసం ఒక క్యాచీ ట్యూన్ రెడీ చేశారని, అది థియేటర్లలో విజిల్స్ వేయించడం ఖాయమని ఇన్ సైడ్ టాక్. ‘స్పిరిట్’లో యాక్షన్ తో పాటు గ్లామర్ డోస్ కూడా దట్టించారని అర్థమవుతోంది. హుమా ఖురేషి ఎంట్రీ వార్త నిజమైతే, మాస్ ఆడియన్స్ కు పండగే. సీరియస్ పోలీస్ డ్రామాలో ఈ స్పెషల్ సాంగ్ ఏ సందర్భంలో వస్తుందో, వీరిద్దరి కెమిస్ట్రీ స్క్రీన్ పై ఎలా పండుతుందో చూడాలంటే సినిమా వచ్చే వరకు వెయిట్ చేయాల్సిందే.


# ‘మన శంకర వరప్రసాద్ గారు’... చిరంజీవి, వెంకటేశ్ కలిసి స్టెప్పులేయడం ఇదే ఫస్ట్ టైమ్!



మెగాస్టార్ చిరంజీవి హీరోగా, అనిల్ రావిపూడి దర్శకత్వంలో వస్తున్న చిత్రం ‘మన శంకర వర ప్రసాద్ గారు’. ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతుండగా, చిత్ర యూనిట్ ఒక అదిరిపోయే అప్‌డేట్‌తో ముందుకొచ్చింది. ఈ చిత్రంలోని ఓ ప్రత్యేక గీతంలో మెగాస్టార్ చిరంజీవితో పాటు విక్టరీ వెంకటేశ్ కూడా కలిసి స్టెప్పులేస్తున్నారు. గచ్చిబౌలిలో వేసిన భారీ సెట్‌లో ఈ పాట చిత్రీకరణ జరుగుతోంది.సినిమా చరిత్రలో చిరంజీవి, వెంకటేశ్ కలిసి డ్యాన్స్ చేయడం ఇదే తొలిసారి కావడంతో అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. సంగీత దర్శకుడు భీమ్స్ సిసిరోలియో అందించిన ఎలక్ట్రిఫైయింగ్ బీట్స్‌కు, 500 మందికి పైగా డ్యాన్సర్లతో ఈ పాటను ఎంతో గ్రాండ్‌గా చిత్రీకరిస్తున్నారు. సెట్‌లో ఇద్దరు స్టార్ హీరోల మధ్య ఉన్న స్నేహపూర్వక వాతావరణం, వారి ఎనర్జీ పాటకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయని చిత్ర వర్గాలు చెబుతున్నాయి. ఈ చిత్రంలో వెంకటేశ్ ఓ కీలకమైన అతిథి పాత్రలో కనిపించనున్నారు. చిరంజీవి సరసన నయనతార హీరోయిన్‌గా నటిస్తుండగా, ‘సైరా నరసింహారెడ్డి’, ‘గాడ్‌ఫాదర్’ తర్వాత వీరిద్దరి కాంబినేషన్‌లో వస్తున్న మూడో సినిమా ఇది. త్వరలోనే చిరంజీవి, నయనతారపై చిత్రీకరించిన ఒక రొమాంటిక్ పాటను విడుదల చేసేందుకు కూడా మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.

షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకాలపై సాహు గారపాటి, సుస్మిత కొణిదెల ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. 2026 సంక్రాంతి కానుకగా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

# ‘కాంతార’పై కామెడీ.. వివాదంలో రణ్‌వీర్ సింగ్!



బాలీవుడ్ నటుడు రణ్‌వీర్ సింగ్ వివాదంలో చిక్కుకున్నారు. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ‘కాంతార’ సినిమాలోని కీలక సన్నివేశాన్ని అనుకరిస్తూ ఆయన చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. దీంతో కన్నడిగులు ఆయనపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు.

గోవాలో జరిగిన ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఇండియా ముగింపు వేడుకలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ కార్యక్రమానికి హాజరైన రణ్‌వీర్, ‘కాంతార’లో రిషబ్ శెట్టి నటన అద్భుతమని ప్రశంసించారు. ముఖ్యంగా దైవం ఆవహించిన సన్నివేశాలు బాగున్నాయని అన్నారు. అయితే, ఆ తర్వాత స్టేజ్‌పై ‘కాంతార’లో ఫేమస్ అయిన ‘ఓ’ అనే శబ్దాన్ని కామెడీగా చేసి చూపించారు. ఆ సమయంలో అక్కడే ఉన్న రిషబ్ శెట్టి కొంత అసౌకర్యానికి గురైనట్లు వీడియోలో స్పష్టంగా కనిపించింది.ఈ సంఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో నెటిజన్లు రణ్‌వీర్‌ను తీవ్రంగా ట్రోల్ చేస్తున్నారు. కన్నడిగులు ఎంతో పవిత్రంగా భావించే దైవానికి సంబంధించిన సన్నివేశాన్ని అపహాస్యం చేయడం సరికాదని మండిపడుతున్నారు. వెంటనే ‘కాంతార’ చిత్ర బృందానికి క్షమాపణ చెప్పాలని, లేకపోతే ఆయన నటిస్తున్న ‘ధురంధర్’ సినిమా విడుదలను అడ్డుకుంటామని హెచ్చరిస్తున్నారు.ఇక రణ్‌వీర్ సింగ్ హీరోగా నటిస్తున్న ‘ధురంధర్’ సినిమా డిసెంబర్ 5న విడుదల కావాల్సి ఉంది. ఈ కొత్త వివాదం నేపథ్యంలో సినిమా విడుదలపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ మొత్తం వ్యవహారంపై రిషబ్ శెట్టి ఎలా స్పందిస్తారనేది ఆసక్తికరంగా మారింది.

# జాతీయ అవార్డు డైరెక్టర్ పై చరణ్ ఆసక్తి!



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ కోసం ఎంతో మంది డైరెక్టర్లు క్యూలో ఉన్నారు. దాదాపు టాలీవుడ్ లో స్టార్ డైరెక్టర్లు ంఅంతా చరణ్ తో ఒక్క సినిమా అయినా తీయాలని వెయిట్ చేస్తున్నారు. త్రివిక్రమ్ ..వంశీ పైడిపల్లి, సుకుమార్, సందీప్ రెడ్డి వంగా, సురేందర్ రెడ్డి ఇలా పేరున్న చాలా మంది క్యూలో ఉన్నారు. చరణ్ డేట్లు ఇస్తే ఇప్పటికిప్పుడు పట్టాలెక్కించడానికి సిద్దంగా ఉన్న డైరెక్టర్లే వీళ్లంతా. వీళ్లు గాక టైర్ 2 హీరోలతో బ్లాక్ బస్టర్లు అందుకున్న డైరెక్టర్లు కూడా చాలా మంది ఎదురు చూస్తున్నారు. వీళ్లందరితో చరణ్ సినిమా తీయడానికి చాలా సమయం పడుతుంది.ప్రస్తుతం తాను ఉన్న బిజీలో ఏడాదికి ఒక సినిమా కూడా రిలీజ్ చేయలేకపోతున్నాడు. గ్లోబల్ స్థాయిలో పేరు రావడంతో రెండేళ్లకు ఒక సినిమా చొప్పున చేస్తున్నాడు. అంతటి బిజీ స్టార్ యువ డైరెక్టర్ సందీప్ రాజ్ ని కలిసిన సందర్భంలో మంచి స్టోరీ ఉంటే చెప్పమని అడిగారుట. ఈ విషయాన్ని సందీప్ రాజు తాజాగా ఓ ఇంటర్వ్యూలో వెల్లడించాడు. ప్రస్తుతం సదీప్ రాజ్ తెరకెక్కించిన %-%మోగ్లీ%-% ప్రచారం పనుల్లో భాగంగా %-%ధృవ%-% టైమ్ లో చరణ్ ని కలిసిన సందర్భాన్ని గుర్తు చేసుకున్నాడు. %-%ధృవ%-% టైమ్ లోనే మంచి కథ ఉంటే చెప్పు అని అడిగారుట చరణ్.

అంత పెద్ద స్టార్ తనని స్టోరీ అడగడంతో ఎంతో సంతోషానికి, ఆశ్చర్యానికి గురయ్యానన్నాడు. %-%కలర్ ఫోటో%-%తో సందీప్ రాజ్ దర్శకుడిగా వెలుగులోకి వచ్చిన సంగతి తెలిసిందే. విమర్శకుల ప్రశంసలందుకున్న చిత్రంగా నిలిచింది. ఆ సినిమాకు ఏకంగా జాతీయ అవార్డు కూడా వచ్చింది. దీంతో సందీప్ రాజ్ కు దేశ వ్యాప్తంగా గుర్తింపు దక్కింది. దీంతో అవకాశాలు బాగానే వచ్చాయి. కానీ తాను మాత్రం తొందరడపడకుండా ఆచితూచి వ్యవ హరిస్తున్నాడు. జాతీయ స్థాయిలో వచ్చిన పేరును చెడగొట్టకుండా తాజా చిత్రం %-%మోగ్లీ%-% తీసినట్లు తెలిపాడు.

ఇందులో హీరోగా యాంకర్ సుమ తనయుడు రోషన్ కనకాల నటిస్తున్నాడు. %-%బబుల్ గమ్%-% సినిమాతో రోషన్ హీరోగా పరిచయమైన సంగతి తెలిసిందే. కానీ ఆ సినిమా నిరుత్సాహ పరిచింది. దీంతో సందీప్ రాజ్ చెప్పిన మోగ్లీ కథ నచ్చడంతో ఆ ద్వయం పట్టాలెక్కింది. అలాగే సందీప్ రాజ్ నటుడిగా కూడా రెండు సినిమాలు చేస్తున్నట్లు తెలిపాడు. ఈ సినిమా కంటే ముందే ఓ స్టార్ హీరోకి స్టోరీ చెప్పినట్లు కూడా వార్తలొచ్చాయి. వాటిపై కూడా స్పం దించాడు. ఆ స్టార్ తో కచ్చితంగా సినిమా ఉంటుందని..అది తన డ్రీమ్ ప్రాజెక్ట్ అని తెలిపాడు.

# ‘దండోరా’ మ్యూజికల్ జర్నీ షురూ.. ఆకట్టుకుంటున్న ‘పిల్లా’ సాంగ్



శివాజీ, నవదీప్, నందు, బిందు మాధవి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం ‘దండోరా’. ఈ సినిమా నుంచి మ్యూజికల్ ప్రమోషన్లు మొదలయ్యాయి. ఇందులో భాగంగా తొలి పాట ‘పిల్లా’ సాంగ్’ లిరికల్ వీడియోను చిత్రబృందం విడుదల చేసింది. ఈ పాటకు ఆడియన్స్ నుంచి విశేష స్పందన వస్తోంది.మార్క్ కె రాబిన్ స్వరపరిచిన ఈ మెలోడీని అనురాగ్ కులకర్ణి, ఆదిత్య భవరాజు ఆలపించగా, పూర్ణాచారి సాహిత్యం అందించారు. టీ-సిరీస్ మ్యూజిక్ ద్వారా ఈ పాట విడుదలైంది.ఈ పాట కథలో చాలా కీలకమైన సందర్భంలో వస్తుంది. హీరో ప్రేమను హీరోయిన్ మాటల్లో చెప్పకుండా, పరోక్షంగా అంగీకరించే సున్నితమైన సన్నివేశాన్ని ఈ పాట ద్వారా చూపించారు. మృదువైన జానపద బాణీలో, సంభాషణ రూపంలో సాగే సాహిత్యం ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. జేడీ మాస్టర్ అందించిన కొరియోగ్రఫీ కూడా పాటలోని భావానికి తగ్గట్టుగా సింపుల్ స్టెప్స్‌తో ఉంది.లిరికల్ వీడియోలో రవికృష్ణ, మణిక చిక్కాల మధ్య కెమిస్ట్రీ సహజంగా పండింది. వారి హావభావాలు, టైమింగ్ పాటకు మరింత అందాన్ని తెచ్చిపెట్టాయి. మురళీకాంత్ దేవసోత్ రచన, దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని లౌక్య ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై రవీంద్ర బెనర్జీ ముప్పానేని నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి వెంకట్ ఆర్. శకమూరి సినిమాటోగ్రఫీ అందిస్తుండగా, సృజన అడుసుమిల్లి ఎడిటర్‌గా పనిచేస్తున్నారు. డిసెంబర్ 25న ఈ సినిమాను ప్రపంచవ్యాప్తంగా విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.